FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :186 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ గురువారం- 26 - ఫిబ్రవరి - 2026

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ.. 25 కంపార్టుమెంట్లలో భక్తులు



- వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు
- టోకెన్లు లేని భక్తులకు దర్శనానికి 12 గంటల సమయం పడుతుందన్న అధికారులు
- రూ. 300 టికెట్ ఉన్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని వెల్లడి

అమరావతి : కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఏడుకొండల వాడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. బుధవారం ఉదయానికి మిగతా..2లో

## సుప్రీంకోర్టులో మల్లారెడ్డికి దక్కని ఊరట



- మాజీ మంత్రి మల్లారెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ
- సర్వే ప్రక్రియ పూర్తయినందున జోక్యానికి నిరాకరణ

హైదరాబాద్: సుప్రీంకోర్టులో తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత మల్లారెడ్డి, ఆయన కుమారుడు మహేందర్ రెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిలకు చుక్కెదురైంది. జీడిమెట్ల భూ సర్వేకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు అంగీకరించలేదు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని జీడిమెట్ల సర్వే నం. 82/1/ఈఈలో గల 0.33 గుంటల భూమికి హద్దులు నిర్ణయించాలని మిగతా..2లో

## హైదరాబాద్‌లో చిరుజల్లులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం



- భాగ్యనగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు
- ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణల్లో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం
- రాష్ట్రంలో అకాల వర్షాలపై అప్రమత్తమైన ప్రభుత్వం

హైదరాబాద్ : లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎండగా ఉంది. ఒంటి గంట తరువాత ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం

- ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ
- ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ
- రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం



హైదరాబాద్: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

- ★ సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
- ★ నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..



- భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది.
- రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి

## 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'

- ❖ కర్ణాటక ఉపముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు
- ❖ కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు



ఢిల్లీ : కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్ లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు. తన కేబినేట్ సహచరుడు హెచ్ సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను విననట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు. మిగతా..2లో

## ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ ప్రధాని పిరికితనం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా

- ❖ రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ
- ❖ నెతన్యాహుతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానన్న భారత ప్రధాని- మోదీపై కాంగ్రెస్ విమర్శలు



ఢిల్లీ : భారత్, ఇజ్రాయెల్‌లు బలమైన, బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. బుధవారం నుంచి రెండు రోజులపాటు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు ముందు మోదీ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

### నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్ పర్యటన : మోదీ

తన పర్యటన భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న శాశ్వత బంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. మిగతా..2లో

## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు



- నందిపల్లి గ్రామంలోని ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జగన్
- భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని వ్యాఖ్య
- ఆలయ కమిటీని అభినందించిన జగన్

## రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి.. వేగవంతమైన సేవలు అందిస్తాం

హైదరాబాద్: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. ఇవాళ సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అద్దె భవనాల్లో



కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## హెరిటేజ్ -వీఎస్ఆర్ ఏవియేషన్ కు సంబంధం లేదు

- అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియా ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ చిట్‌చాట్
- బాబాయ్‌ను చంపి కత్తి మా చేతిలో పెట్టారని ఇప్పుడు వీఎస్ఆర్ ఏవియేషన్‌పై వైఎస్సార్సీపీ ఆరోపణలు కూడా అలాంటివేనని వెల్లడి



అమరావతి : బాబాయిని చంపేసి తమ చేతిలో కత్తి పెట్టినట్లే వీఎస్ ఆర్ ఏవియేషన్ విషయంలో వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలు కూడా అలాంటివేనని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియాతో చిట్ చాట్ చేసిన మంత్రి లోకేశ్ వైఎస్సార్సీపీ ఆరోపణలపై మాట్లాడారు. హెరిటేజ్ కు వీఎస్ఆర్ ఏవియేషన్ కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ అని గుర్తుచేశారు. మిగతా..2లో

తొలి ఆకాంక్ష
గురువారం- 23 - ఫిబ్రవరి - 2026

మొదటి పేజి తరువాయి

## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

అమరావతి : కడప జిల్లా వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొన్నారు. శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. "భక్తి మార్గం ద్వారానే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నందిపల్లిలో ఈ మహోత్సవాన్ని ఒక పండగలా నిర్వహించడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, ఇతర సభ్యులను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు. రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలువవద్దని అన్నారు. నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

## భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..

దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది. రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'రైల్ పార్సిల్ యాప్' పేరుతో లాజిస్టిక్ సర్వీస్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. దక్షిణ మధ్య రైల్వే – హైదరాబాద్ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో రైల్ పార్సిల్ యాప్‌ని డెవలప్ చేసింది. సికింద్రాబాద్ రైల్వేలో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ రైల్ పార్సిల్ యాప్‌ని లాంచ్ చేశారు.

### సూపర్ సెంచరీ వెనుక మాస్టర్ మైండ్.. సీక్రెట్ బయటపెట్టిన హ్యేర రోడ్లు.. తాగునీటికి నిధులివ్వండి మొదటగా 7 నగరాల్లో..

ఇంటి వద్దనే పార్సిల్ బుకింగ్, డెలివరీ సర్వీసులను అందించే లక్ష్యంతో 'రైల్ పార్సిల్ యాప్'ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతీయ రైల్వేలో తొలిసారిగా ఈ పైలట్ ప్రాజెక్టును హైదరాబాద్ డివిజన్‌లో అమలు చేయడానికి దక్షిణ మధ్య రైల్వే సిద్ధమైంది. మొదటగా 7 నగరాల్లో 'రైల్ పార్సిల్ యాప్' సేవలను ప్రారంభించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, బెంగళూరు, చెన్నైలలో ఈ సర్వీసులని అందుబాటులోకి తెచ్చింది. దక్షిణ మధ్య రైల్వే.. ఇతర మూడు లాజిస్టిక్ పార్టనర్స్‌తో కలిసి డోర్ టు, మిడిల్, మెయిన్ డెలివరీ సర్వీసులకి శ్రీకారం చుట్టింది.

### మీ ఇంటి వద్ద నుంచే ఈ యాప్ సేవలు..

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడారు. ప్రజలు నేరుగా మీ ఇంటి వద్ద నుంచే 'రైల్ పార్సిల్ యాప్' సేవలని వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ యాప్‌తో అతి సులువుగా, వేగంగా పార్సిల్స్ సేవలని అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీంతో పాటు దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్‌పై అధ్యయనం చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)– బెంగళూరుతో అవగాహన ఒప్పందం చేసుకుందని వివరించారు.

### వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ..

రైల్ పార్సిల్ యాప్.. ఫస్ట్ మైల్ (పికప్), మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా), లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా అనుసంధానించేలా ఈ యాప్ సేవలు ఉంటాయని తెలిపారు. ఇది పార్సిల్ సేవలను సులభతరం చేస్తుందని తెలిపారు. వినియోగదారులు ఇంటి నుంచి పార్సిల్ సరుకులను బుకింగ్ చేయడానికి, ట్రాక్ చేయడానికి వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ఉపయోగపడుతుందని వెల్లడించారు. పరిశ్రమ, వినియోగదారులు, వ్యాపారాలు, లాజిస్టిక్స్ భాగస్వాములను ఒకే డిజిటల్ పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడానికి ఈ యాప్‌ని రూపొందించామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ పేర్కొన్నారు

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ.. 25 కంపార్టుమెంట్లలో భక్తులు

వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 25 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి 12 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. సర్వదర్శనం టోకెన్లు ఉన్నవారికి 3 నుంచి 5 గంటల సమయం పడుతుందని వెల్లడించారు. రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని తెలిపారు. నిన్న మొత్తం 74,902 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. మొత్తం 22,869 మంది భక్తులు తలనీలాలను సమర్పించారు. హుండీ ద్వారా రూ. 4.05 కోట్ల ఆదాయం వచ్చింది.

## సుప్రీంకోర్టులో మల్లారెడ్డికి దక్కని ఊరట

కోరుతూ శేరి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తొలుత హైకోర్టును ఆశ్రయించారు. తన భూమికి వెళ్లే దారిని మూసివేశారని, ఈ విషయంలో తహసీల్దార్ జారీ చేసిన లేఖను కూడా ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి, 45 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ తీర్పును మల్లారెడ్డి తదితరులు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా, సింగిల్ జడ్జి ఉత్తర్వులను ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై నిన్న జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.వి. అంజరియాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయినందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## నన్ను క్షమించండి..! ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన పత్రాల్లో తన పేరు ఉండడంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉండడంపై ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పినట్లు తాజాగా వెల్లడైంది. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని పేర్కొన్నారు. అయితే, ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. ఎప్‌స్టీన్ నేరాల్లో మాత్రం భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ ఈ అంశాలను పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ పేర్కొన్నట్లు తనకు ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్న మాట వాస్తవమేనని టౌన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గేట్స్ ఫౌండేషన్ సభ్యులతో బిల్‌గేట్స్ చెప్పారు. అయితే, వాళ్లు ఎప్‌స్టీన్ నేరాల్లో పాల్గొనలేదని స్పష్టం చేశారు. ఎప్‌స్టీన్‌తో భేటీ అనంతరం అతడి అసిస్టెంట్లు తనతో ఫొటోలు దిగారని, తాను వారిని ఎప్పుడూ కలవలేదని స్పష్టం చేశారు. అతడితో పలుమార్లు భేటీ కావడం, వీటికి గేట్స్ ఫౌండేషన్ సభ్యులను తీసుకురావడం చాలా పెద్ద తప్పేనని గేట్స్ విచారం వ్యక్తంచేశారు. తాను చేసిన తప్పిదానికి ఇందులో ఇరుక్కున్న వారికి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. ఓ మైనర్‌పై వేధింపులకు సంబంధించిన కేసులో 2011లో ఎప్‌స్టీన్ దోషిగా తేలిన మూడేళ్ల తర్వాత అతడితో భేటీ అయ్యానని బిల్‌గేట్స్ వెల్లడించారు. అతడి నేపథ్యాన్ని సరిగ్గా తనిఖీ చేసుకోలేదన్నారు. ఈ విషయంపై మిలిందా గేట్స్ (మాజీ భార్య) ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ అతడితో పరిచయాన్ని కొనసాగించానని అన్నారు. అతడి విషయంలో మిలిందా ఎప్పుడూ సందేహాస్పదంగానే ఉండేదన్నారు. ఇదిలాఉంటే, ఎప్‌స్టీన్ ఫైల్స్ దర్యాప్తునకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం - నిర్లక్ష్యం వహించొద్దు

మొదటి పేజి తరువాయి

క్షేత్ర స్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఘటనలో ప్రస్తుతానికి 76 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. ఇద్దరు మినహా అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా నీటి సరఫరాను ఆపేశామని, ప్రత్యామ్నాయాల ద్వారా సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. రాజమహేంద్రవరం పాల ఘటనలో బాధితులు నిరంతర వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అధికారులు తెలిపారు. పాల శాంపిళ్లను ఇప్పటికే ల్యాబ్ కు పంపామన్నారు. శాఖపరంగా దీనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని అధికారులు వెల్లడించారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇదిలావుంటే రాజమహేంద్రవరం ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మృతి చెందారు. ఇప్పటికే ప్రభుత్వం మృతుల



కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ఘటనలో పాలు సరఫరా చేసిన గణేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు విచారణాధికారి, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. శ్రీకాకుళంలో మూడు రోజుల్లో 76 అతిసారం కేసులు నమోదయ్యాయి. అతిసారం ప్రబలటంపై సీఎం చంద్రబాబు మంగళవారం కూడా రెండుసార్లు జిల్లా అధికారులతో సమీక్షించారు. వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్ పరామర్శించారు. డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున 10 లక్షల ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అతిసారం ప్రబలడానికి తాగునీరు, కలుషితం కావడమే కారణమని అధికారులు అవమానిస్తున్నారు. ఇటీవల నగరంలోని కొన్ని వీధుల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. పైపులైన్లు పగటటంతో వాటిలోకి మురుగు నీరు చేరిందని భావిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీరు: శ్రీకాకుళంలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మంత్రి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

## హైదరాబాద్‌లో చిరుజల్లులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం

మొదటి పేజి తరువాయి

ద్రోణి ప్రభావంతో ఇవాళ, రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణల్లో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం ఉంది. రాగల 3 గంటల్లో హైదరాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, ములుగు, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం : తెలంగాణలో ఓ వైపు మరోవైపు వర్షం కురుస్తూ భిన్న వాతావరణం నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ద్రోణి, క్యూంబిలోనింబస్ మేఘాల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ, రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. ఫిబ్రవరి నెల శీతాకాలం నుంచి వేసవి కాలం మార్చి, ఏప్రిల్, మే నెల మారుతున్నప్పుడు ఉష్ణోగ్రతలు క్రమంగా చల్లటి వాతావరణం నుంచి ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతాయని చెప్పారు. అదే విధంగా ఫిబ్రవరి రెండో వారంలో నుంచి మూడో వారానికి ఉష్ణోగ్రతలు పెరిగాయని, ఫిబ్రవరి నెల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయని గుర్తు చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడ్డాయి : వివిధ ప్రాంతాల ఉష్ణోగ్రతల కారణంగా ద్రోణులు, ఉపరితల ఆవర్తనాలు, అల్పపీడనాలు ఏర్పడుతుంటాయని శ్రీనివాస్ రావు వెల్లడించారు. ఈ సందర్భంగా తేమ గాలులు భూమిలోకి వెళ్లినప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కడైతే ఎక్కువగా ఉండాయో ఆ ప్రాంతాల్లో మేఘావృతం ఏర్పడి ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతుంటాయని పేర్కొన్నారు. ఈ జల్లులు కూడా మధ్యాహ్నం, సాయంత్రం మాత్రమే కురిసే అవకాశం ఉంటుందని, తెలంగాణలో రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడ్డాయని వివరించారు. "ఇవాళ, రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. తేమ గాలులు భూమిలోకి వెళ్లినప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కడైతే ఎక్కువగా ఉండాయో ఆ ప్రాంతాల్లో మేఘావృతం ఏర్పడి ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతుంటాయి."– శ్రీనివాస్ రావు, వాతావరణ శాఖ అధికారి రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధం : తెలంగాణలో అకాల వర్షాలపై రాష్ట్రం ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో అకాల వర్షాల నుంచి రైతు పంటలకు సంరక్షణ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టార్పాలిన్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదాలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులకు అక్కడే అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు అందించామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తుల రాకపోకలు అధికంగా కొనసాగుతున్నాయని, ఆకస్మిక వాతావరణ మార్పులు, అధిక తేమ, పురుగు సమస్యలు, అగ్ని ప్రమాదాలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతర అనుకోని పరిస్థితుల వల్ల మౌలిక సదుపాయాల పరంగా తాత్కాలిక నిల్వ కోసం తగినంత గోదాములు, కవర్డ్ ప్రదేశాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు.

# హెరిటేజ్ -వీఎస్ఆర్ ఏవియేషన్ కు సంబంధం లేదు

మొదటి పేజి తరువాయి

అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో వీఎస్ఆర్ ఏవియేషన్, హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద ఫైనాన్స్ తీసుకుందని లోకేశ్ వెల్లడించారు. ఆ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని, అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని, అది యాక్సిడెంట్ కు గురి అవుతుందని కలగన్నామా అని లోకేశ్ ప్రశ్నించారు. తాము ఏమన్నా జ్యోతిష్యులమా అని నిలదీశారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తాను ఎందుకు సమాధానం చెప్పాలని అన్నారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం చెబుతామని లోకేశ్ తేల్చిచెప్పారు. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు తమకు అందిస్తానని మీడియాతో అన్నారు. చిల్లర దొంగలను పట్టుకొని గజ దొంగలను వదిలేస్తున్నారా అని బొత్స చేసిన వ్యాఖ్యలపై జగన్ గజ దొంగ అని



బొత్స చెబుతున్నారా అని, జగన్ ను పట్టుకోమని బొత్స చెబుతున్నారంటూ లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. మాపై 6కు పైగా కేసులు పెట్టారు: సిట్ విచారణలో తేలింది అంతా అదే కదా అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. తమ మీద 6కు పైగా ఫైబర్ నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని దుయ్యబట్టారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదంగాందాలని, మంత్రులకు అయితే గవర్నర్, ఎమ్మెల్యేలు అయితే స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని లోకేశ్ తెలిపారు. గవర్నర్ కు ఆధారాలు ఎందుకు చూపలేదని నిలదీశారు. ఒక్క ఆధారమైన చూపారా వాళ్లు పెట్టినవన్నీ తప్పుడు కేసులని మంత్రి మండిపడ్డారు. ఎమ్మెల్యేలకు ఒక యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు పెడతామని మంత్రి లోకేశ్ చెప్పారు. 2 రోజులు పాటు వారు అంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్ లో ఉండాలన్న లోకేశ్ ఈ ఒరియేంటేషన్ కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని తాము అంతా విద్యార్థులమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే మీటింగ్ లు రాజకీయాలకు అతీతమని తెలిపారు. ఫ్యామిలీ కాన్సెప్ట్ లోనే జరుగుతుందని, రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి లోకేశ్ చెప్పారు.

## ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ- ప్రధాని పిరికితనం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా

మొదటి పేజి తరువాయి



స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం ఇరు దేశాల ఉమ్మడి దృక్పథాన్ని ముందుకు తీసుకువెళ్తుందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నానని తెలిపారు. "సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణ, వ్యవసాయం, నీటి నిర్వహణ, రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడి సహా వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపేందుకు ఎదురు చూస్తున్నాను. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై కూడా ఇద్దరు నాయకులం అభిప్రాయాలను పంచుకుంటాం. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా నిలవనున్నాను. దీన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇది ఇజ్రాయెల్, భారత్ మధ్య ఉన్న బలమైన పార్లమెంటరీ, ప్రజాస్వామ్య సంబంధాలను సూచిస్తుంది. ఇరుదేశాల మధ్య స్నేహాన్ని చాలా కాలంగా పెంచుతున్న ప్రవాస భారతీయులతో సంభాషించడానికి ఎదురు చూస్తున్నాను. " అని మోదీ పేర్కొన్నారు.

### మోదీ పర్యటన చరిత్రాత్మకమైనది : ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

అలాగే భారత ప్రధాని మోదీ తమ దేశంలో రెండు రోజులపాటు పర్యటించనుండడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. మోదీ పర్యటనను చరిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. ఈ పర్యటనలో ఇరుదేశాల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అలాగే మోదీని తన ప్రియమైన స్నేహితుడిగా అభివర్ణించారు. "బుధవారం ఉదయం జరిగిన క్యాబినెట్ సమావేశంలో నా ప్రియమైన స్నేహితుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన గురించి చర్చించాం. ఆవిష్కరణ, భద్రత, ఉమ్మడి వ్యూహాత్మక దృక్పథంలో ఇరుదేశాలు భాగస్వాములు. మోదీ, నేను వ్యక్తిగత స్నేహితులం. మేము తరచుగా ఫోన్‌లో మాట్లాడుకుంటాం. "అని నెతన్యాహు వ్యాఖ్యానించారు.

### మోదీపై కాంగ్రెస్ విమర్శలు

మరోవైపు, మోదీ ఇజ్రాయెల్ పర్యటన వేళ కాంగ్రెస్ పార్టీ ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. ప్రపంచం మొత్తం మోదీ ప్రియమైన స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును విమర్శిస్తోందని ఆరోపించింది. కానీ ప్రధాని మోదీ మాత్రం నైతిక పిరికితనం ప్రదర్శిస్తున్నారని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "1960 మే 20న అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గాజాలో పర్యటించారు. అక్కడ యూఎన్ అత్యవసర దళంలోని భారత బృందాన్ని కలిశారు. 1981 నవంబర్ 29న భారత్ పాలస్తీనాకు సంఘీభావంగా ఒక స్మారక తపాలా బిళ్లను విడుదల చేసింది. 1988 నవంబర్ 18న పాలస్తీనాను దేశంగా భారత్ అధికారికంగా గుర్తించింది. అది వేరే యుగం. ఇప్పుడు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును నిస్సందేహంగా ఆలింగనం చేసుకుంటున్నారు. నెతన్యాహు గాజాను శిథిలాలుగా, ధూళిగా మార్చారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో అక్రమ స్థావరాల విస్తరణకు కుట్ర పన్నుతున్నారు. యావత్ ప్రపంచం తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహును విమర్శిస్తుండగా మోదీ మాత్రం తన నైతిక పిరికితనాన్ని ప్రదర్శిస్తున్నారు." అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

### గాజా మారణహోమాన్ని తన ప్రసంగంలో మోదీ ప్రస్తావించాలి : ప్రియాంక డిమాండ్

అలాగే ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశిస్తూ మోదీ చేసే ప్రసంగంలో గాజాలో జరిగిన మారణహోమం గురించి ప్రస్తావిస్తారని, అలాగే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. భారత్ ప్రపంచానికి సత్యం, శాంతి, న్యాయం వెలుగును చూపించడం కొనసాగించాలని కోరారు. ఈ మేరకు ప్రియాంక ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'

మొదటి పేజి తరువాయి

తనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఢిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు ఎలాంటి కాల్స్ రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం ఢిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహోళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు. "నేను ఢిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను ఢిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం



సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా! గతేడాది, నవంబర్ 20తో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్ నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

# సంపాదకీయం

## భారత్‌కు భాగవత్ దిశా నిర్దేశమేమిటి

'మనం ప్రతి ఒక్కరినీ ఎలాంటి ప్రతిఘటన లేకుండా అంగీకరించాలి' (సర్వేషాం అవిరోధేనా) అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్ ఒక సందర్భంలో చెప్పారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100వ సంవత్సరంలో ప్రవేశించిన సందర్భంగా ఆయన దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పర్యటిస్తూ పలు సభల్లో ప్రసంగిస్తున్నారు. అనేక వర్గాల వారితో సమావేశమై సంభాషణలు జరుపుతున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమంటే ఒకప్పుడు ఆర్ఎస్ ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకించినవారు, ఆ సంస్థపై ఏ అభిప్రాయం లేని తటస్థులతో పాటు రకరకాల వర్గాల్లో దూరి తమ ఉనికిని చాటుకునే మహానుభావులు సైతం మోహన్ భాగవత్ సమావేశాల్లో పాల్గొంటున్నారు. విద్యావేత్తలు, డాక్టర్లు, న్యాయవాదులు, వణిక్ ప్రముఖులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారులు, నటులు, మీడియా ప్రతినిధులు, న్యాయవాదులు, మాజీ న్యాయమూర్తులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరవుతున్నారు ముంబైలో అక్షయ్‌కుమార్, రణబీర్‌కపూర్, సల్మాన్ ఖాన్ తదితర తారాగణం భాగవత్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. మంచి సందేశాలు వ్యాప్తి చేసే సినిమాల్లో నటించినందుకు సల్మాన్ ఖాన్‌ను భాగవత్ ప్రశంసించారు. హైదరాబాద్‌లో వామపక్షీయులు కూడా భాగవత్ ప్రసంగానికి హాజరుకావడం గమనార్హం. ఇంత విస్తృత స్థాయిలో వివిధ వర్గాల వారిని ఒక సంస్థ ఆకర్షించడం సాధారణ విషయం కాదు. దేశం ఇప్పుడు ఒక సైద్ధాంతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సిద్ధాంతాల ప్రాతిపదికన జరిగిన అనేక ఉద్యమాలు పరీక్షలకు, సమీక్షలకు, వైఫల్యాలకు లోనై కొట్టుకుపోయాయి. సైద్ధాంతిక దారిద్ర్యం అంతటా తాండవిస్తోంది. సమాజం పట్ల, అణగారిన వర్గాల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించేవారు ఒక మూసలో ఇమడలేకపోతున్నారు. ఇప్పుడే కాదు, గతంలో కూడా తత్వవేత్తలు ఇలాంటి సామాజిక పరిస్థితులను ఎదుర్కొని విశ్లేషించిన సందర్భాలున్నాయి. మరి మోహన్ భాగవత్ ప్రస్తుత అయోమయ పరిస్థితులలో ఏమి మాట్లాడతారా అన్న ఆసక్తితోనే అనేకమంది ఆయన సభలకు హాజరు అవుతున్నారని అర్థం చేసుకోవల్సి వున్నది. రకరకాల భావజాలాల అనుయాయులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఆర్ఎస్ఎస్ విస్తరిస్తుండడం, దాని అనుబంధ రాజకీయ సంస్థ అయిన భారతీయ జనతా పార్టీ తిరుగులేని జాతీయ రాజకీయ శక్తిగా ప్రభావ ప్రాబల్యాలను సంతరించుకోవడం ఒక రకంగా సంఘ్ పరివార్ శక్తులకు సదవకాశం. అయితే 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఆర్ఎస్ఎస్ కూడా ఒక నిర్దుష్టమైన స్పష్టతతో ఉన్నదా? ఈ విషయాన్ని తరచి చూడవలసిన అవసరం ఉన్నది. హెగ్డేవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ కూడా ఇప్పటి ఆర్ఎస్ ఎస్‌కూ ఎంతో తేడా ఉన్నది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి, గత పది సంవత్సరాలకు పైగా నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా కొనసాగడానికి కారణమైన ఆర్ఎస్ఎస్ ఇవాళ ఒక సంధి దశలో ఉన్నది. కేంద్రంలో మోదీ ఇవాళ ఏమి చేసినా జనం ఆర్ఎస్ఎస్ వైపు చూస్తున్నారు. మోదీ చేసిన మంచి పనులకు ఆర్ఎస్ఎస్‌కు ఎంత ఘనత లభిస్తుందో, ఆయన తీసుకున్న అన్ని నిర్ణయాలకూ ఆర్ఎస్ఎస్ జవాబుదారీ అవుతుందని చాలా మంది భ్రమిస్తున్నారు. అయోధ్యలో బాల శ్రీరాముడి ప్రతిష్ఠాపన సమయంలో నరేంద్రమోదీ వెనుక మోహన్ భాగవత్ ఉన్న దృశ్యాలను చూసినవారు మోదీకి అన్ని విషయాల్లోనూ మోహన్ భాగవత్ అండగా ఉంటారనుకోవడంలో ఆశ్చర్యం లేదు. విచిత్రమేమంటే జాతీయవాదులు అని తమను తాము చెప్పుకుంటున్నవారు కూడా మోదీ చేసిన అన్ని పనులను పిడివాదంతో సమర్థించడం, ప్రత్యర్థులపై తీవ్ర పరిభాషలో విరుచుకుపడడం ప్రస్తుత సైద్ధాంతిక అయోమయాన్ని మరింతగా తీవ్రతరం చేస్తోంది. ఆర్ఎస్ఎస్‌కూ బీజేపీకి మధ్య ఉన్న తేడాను స్పష్టంగా చెప్పేందుకు మోహన్ భాగవత్ అనేక సమావేశాల్లో ప్రయత్నించారు. ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి రాజకీయ అధికార ఆకాంక్ష లేదని, మొత్తం హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, పౌరుల వ్యక్తిత్వాన్ని నిర్మించడం తమ ఏకైక లక్ష్యమని ఆయన ఇటీవల డెహ్రాడూన్‌లో మాజీ సైనికాధికారుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. ఆర్ఎస్ఎస్‌ను బీజేపీతో పోల్చి చూడకూడదని, బీజేపీ కళ్లతో ఆర్ఎస్ఎస్‌ను చూడడడం అతి పెద్ద తప్పిదమని ఆయన గత ఏడాది కోల్‌కతాలో చెప్పారు.

# చైనా గెలుపు మంత్రమేంటి?



ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగిన చైనా విజయ రహస్యం ఏంటి? వాణిజ్య రంగంలో దూసుకెళ్లడానికి అనుసరించే గెలుపు సూత్రమేంటి? చైనా కంపెనీలు స్టార్టప్‌ల స్థాయి నుంచి టెక్ దిగ్గజాలుగా శరవేగంగా ఎలా ఎదుగుతున్నాయి? ఈ విశేషాలను తెలుసుకోవడం ఆసక్తికరమే కాదు, అవసరం కూడా! షాంఘైలోని చైనా యూరప్ ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్(సీఈఐబీఎస్)కు ఆసియాలో అత్యుత్తమ వాణిజ్య విద్యాసంస్థగా పేరుంది. అందులో నా పూర్వ సహోద్యోగి ఆచార్య లియాంగ్ నెంగ్, అమెరికాలోని వార్టన్ బిజినెస్ స్కూల్‌కు చెందిన హార్బీర్ సింగ్, పీటర్ కాపెలి, మైఖేల్ యూసీమ్‌లతో కలిసి 'ద ఫార్చ్యూన్ మేకర్స్' పుస్తకాన్ని వెలువరించారు. ఆసియా వ్యాపారాలపై ఉన్న సాధారణ అభిప్రాయాలను పటాపంచలు చేసే భిన్నమైన విశ్లేషణను ఆ గ్రంథంలో అందించారు. చైనా పారిశ్రామిక వ్యవస్థాపకుల విజయాలకు అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వం అందిస్తున్న అండదండలే కారణమనుకోవడం సరికాదని స్పష్టంచేశారు. అటువంటి అండ లేకపోయినా వారు రాణిస్తున్నారని తేల్చారు. వ్యాపార స్థాపన, అభివృద్ధికి అన్ని వేళలా వ్యవస్థాగతమైన మద్దతు లభించకపోవచ్చు. మార్కెట్‌లో పోటీ తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నా స్వశక్తితో తట్టుకుని నిలబడి వ్యాపారాన్ని విజయవంతం చేసుకోవాల్సి ఉంటుంది. తమకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి అనుభవం నుంచి పాఠాలు నేర్చుకుంటూ ముందుకు దూసుకెళ్లాల్సిందే. వ్యాపార పరంగా వివిధ పక్షాలతో సంబంధాలను వృద్ధి చేసుకుంటూ పురోగమించాల్సిన అవసరం ఉంటుంది.

### నిరంతర తపన

అంతా బాగుంటే సమస్యలూ ఉండవు, వాటిని అధిగమించడానికి కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరమూ ఉండదు. వనరుల సమృద్ధికంటే కొరతలు, ప్రతిబంధకాలే నవీకరణను సాధించాలనే తపనను పుట్టిస్తాయి. చైనీయులు పాశ్చాత్య వ్యాపార నమూనాలపై పూర్తిగా ఆధారపడకుండా స్థానిక పరిస్థితులకు తగినట్లుగా మార్పుచేర్పులు చేసుకున్న నమూనాలనే అనుసరిస్తారు. ఈ క్రమంలోనే కొత్తదనాన్ని అన్వేషించి, ఆవిష్కరిస్తారు. మార్కెట్ గురించి పూర్తి సమాచారం కోసం ఎదురు చూడకుండా, తక్షణం రంగంలోకి దిగి తప్పులను సరిదిద్దుకుంటూ కొత్త ఆలోచనలతో, సరికొత్త పద్ధతులతో ముందుకు సాగుతారు. నవీకరణ కొరత నుంచి పుడుతుందే తప్ప సమృద్ధి నుంచి పుట్టదని నిరూపిస్తారు. బీవైడీ తదితర సంస్థలు ఈ పంథాలోనే ముందుకుసాగి ప్రపంచ దిగ్గజాలుగా వెలుగుతున్నాయి. పోటీ తీవ్రంగా ఉండి, పరిస్థితులు మారిపోయే అస్థిర మార్కెట్‌లో మనుగడ సాగించాలంటే, వైఫల్యం ఎదురయ్యే లోపే సరైన పాఠాలు నేర్చుకుంటూ, విజయం వైపు దూసుకెళ్లాలి. ఈ నేర్పు శిక్షణ ద్వారా మాత్రమే సిద్ధించదు. ఎదుటివారి అత్యుత్తమ నిర్వహణ పద్ధతులను గమనిస్తూ, నిరంతర అభ్యాసంపై మక్కువతో పురోగమించడం ద్వారా మాత్రమే ఒంటబడుతుంది. అనుభవాన్ని, దాని నుంచి నేర్చుకున్న పాఠాలను సంస్థలో అంతర్గత జ్ఞానంగా మార్చి, సిబ్బందితో పంచుకోవడం ద్వారానే అలీబాబా వంటి కంపెనీలు ప్రపంచంలో మేటిగా ఎదిగాయి. ఎప్పటికప్పుడు మారిపోయే అస్థిర మార్కెట్లలో భవిష్యత్తును అంచనా వేయడంకన్నా వేగంగా స్పందించగల, పరిస్థితులకు అనుగుణంగా మారగల సామర్థ్యానికే విజయం లభిస్తుంది. వ్యవస్థాపకులు వేగంగా తీసుకునే నిర్ణయాలు, వనరులను అవసరమైన చోటికి తక్షణం మళ్లించే విధానాలే వ్యాపార విజయానికి కీలకాలు. షావొమీ తన కొత్త మోడళ్లను నెలల వ్యవధిలోనే విడుదల చేస్తుంటుంది. విజయవంతమైన మోడళ్లనూ అదే పనిగా కొనసాగించదు. వ్యాపార వ్యూహమనేది సజీవ నిరంతర ప్రవాహమనే సూత్రమే షావొమీ విజయానికి మూలం. చైనా కంపెనీలు అనునిత్యం అభివృద్ధినే జపిస్తాయి, పరితపిస్తాయి. నిరంతర ప్రగతి లేనిదే మనుగడే లేదన్నట్లుగా వ్యవహరిస్తాయి. వ్యాపారంలో ఎంత ఎత్తుకు ఎదిగితే అంతగా పోటీ నుంచి రక్షణ లభిస్తుందని, ప్రభుత్వ విధానాల్లో మార్పులను తట్టుకునే సత్తా లభిస్తుందని భావిస్తాయి. అందుకే వినియోగదారుల సంఖ్యను పెంచుకోవడానికి, కొత్త మార్కెట్లలోకి విస్తరించడానికి అహోరాత్రులు శ్రమిస్తాయి. అంతర్జాతీయాకరణను రక్షాకవచంగా భావిస్తూ ఎదుగుతాయి. బయటి ప్రపంచంలో పోటీ, సర్కారీ విధానాల్లో మార్పులు, అనూహ్య పరిస్థితులు సర్వసాధారణం. ఇలాంటి అస్థిరతను ఏ కంపెనీ అయినా బలమైన అంతర్గత సంస్కృతితోనే అధిగమించగలదు. లోతైన క్రమశిక్షణ కంపెనీ సంస్కృతిలో విడదీయరాని భాగం కావాలి. నిర్వహణా పద్ధతుల్లో లోపాలున్నా క్రమశిక్షణతో వాటిని అధిగమించి ముందుకు సాగవచ్చు. వ్యాపారమంటే అమ్మడం, కొనడంతో ముగిసిపోయే లావాదేవీల సంస్కృతి కాదని, అంతకు మించినదని గ్రహించాలి. అగ్రశ్రేణి చైనా కంపెనీలు ఈ గ్రహింపుతోనే దినదినాభివృద్ధి చెందుతున్నాయి.

### వేగంగా కార్యనిర్వహణ

చైనాలో రాజకీయాల మాదిరిగానే వ్యాపారాలూ అగ్ర నాయకుడు(బిగ్‌బాస్), అంటే వ్యవస్థాపకుడి ఆధ్వర్యంలో నడుస్తాయి. నాయకుడంటే కేవలం అలంకారప్రాయంగా పదవిలో ఉండే వ్యక్తి కాదు. ప్రతి సాహసోపేతమైన నిర్ణయానికీ వ్యవస్థాపకుడే బాధ్యుడు. ఆ నిర్ణయాన్ని చురుగ్గా ఆచరణలో పెట్టే క్రియాశీల రూపశిల్పి కూడా. పాశ్చాత్య దేశాలకు ఇది నిరంకుశ కార్యశైలిగా కనిపించవచ్చు. కానీ, బిగ్‌బాస్ వ్యవస్థ అద్భుతమైన వేగంతో కార్యనిర్వహణ సాధిస్తుంది. వనరుల సమీకరణకు సమర్థ మార్గదర్శిగా పనిచేస్తుంది. అలాగని నాయకుడే అన్నీ చేయాలని కాదు, వ్యాపారాన్ని విస్తరించడానికి వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఎప్పుడు, ఎలా నియోగించాలో కూడా ఉత్తమ నాయకులకు బాగా తెలుసు. చివరగా, చైనాలో బుద్ధిగా నిబంధనలు పాటించినంత మాత్రాన వ్యాపారంలో విజయం దక్కదు. దాంతోపాటు బ్యాంకులు, స్థానిక అధికారులు, సరఫరాదారులతో ఉన్న సంబంధాలు, భాగస్వామ్యాల నెట్‌వర్కే కీలకం. దీని సాయంతో ఎంతటి క్లిష్ట పరిస్థితుల నుంచయినా గట్టెక్కగలుగుతారు. 'ద ఫార్చ్యూన్ మేకర్స్'లో వివరించిన విజయ సూత్రాలు కేవలం చైనాకే వర్తించే లక్షణాలు కావు. ప్రపంచంలో ఎక్కడైనాసరే వ్యాపార నిర్వహణలో అనిశ్చితిని, అస్థిరతను ఎదుర్కొనే ఏ నాయకుడికైనా మార్గదర్శిలా పనికొస్తాయి. కేవలం అధిక వనరులు లేదా పరిపూర్ణమైన సంస్థలు ఉన్నంత మాత్రాన విజయం లభించదు. మన చుట్టూ ఉన్నవారికన్నా వేగంగా మార్పుచేర్పులకు స్పందించే మనస్తత్వాన్ని అలవర్చుకోవడమే విజయానికి దగ్గరి దారి

# మావోయిస్టులకు స్వాగతం






సాయుధపోరుకు స్వస్తి పలికి జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులకు స్వాగతం. ఆధునిక ప్రపంచంలో ఎక్కడా సాయుధపోరాటాలకు, విముక్తి ఉద్యమాలకు చోటు లేదు. ఆయా దేశాల్లోని సమకాలీన రాజకీయ స్థితిగతులే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఆలస్యంగానైనా భారత మావోయిస్టులు తమ పంథా మార్చుకుని సాయుధ పోరుకు స్వస్తి పలికి సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావటం వారి వారి కుటుంబాలకు, దేశానికి శుభపరిణామం. ఆలస్యంగానైనా హింసను విడనాడి, వాస్తవిక ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం, ప్రజాస్వామ్య పంథాను స్వీకరించట సరైన నిర్ణయం. పీపుల్స్ వార్, మావోయిజం పేరుతో 50 ఏళ్లుగా యువత అడవుల బాట పట్టింది. పోలీసులు, ఉద్యమకారులు వేలాది మంది ఈ సంఘర్షణలో ప్రాణాలు కోల్పోయారు.

### దేశం కోల్పోయిన మేధస్సు

వేలాది కుటుంబాలు కుటుంబ పెద్దను కోల్పోయి రోడ్డున పడ్డాయి. ఎంతో మంది తల్లుల కడుపుకోత వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. అతివాద వామపక్ష ఉద్యమాల బాధితులు లక్షల్లోనే ఉంటారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, దేశ స్థాయిలో ఎంతో మంది రాజకీయ నాయకత్వం ప్రాణాలు కోల్పోయింది. ఫలితంగా ఎంతో భవిష్యత్తు, మేధస్సు కలిగిన యువతను భారత దేశం కోల్పోయింది. తద్వారా నవభారత నిర్మాణం ఆలస్యమవుతూ వచ్చింది. మావోయిజానికి ప్రస్తుతం ముగింపు సమయం. సిద్ధాంత వైరుధ్యాలున్నప్పటికీ మావోయిస్టుల మేధస్సు ఈ దేశ నిర్మాణానికి అవసరం. అయితే భారతీయ మూలాలను అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా వారి మేధస్సును నవభారత నిర్మాణానికి తోడ్పాటునందించాల్సి ఉంటుంది. వేగవంతమైన నేషన్ బిల్డింగ్‌కు మావోయిజం వంటి సాయుధ పోరాట సిద్ధాంతాలకు చోటే లేదు.

### దేశం మరిచిపోలేని గాయాలు

దశాబ్దాలుగా మావోయిస్టుల పేరుతో జరిగిన హింస, అరణ్యాలలో నిష్కల్మషంగా జీవించే ఆదివాసీల రక్తపాతం.. ఇవి ఈ దేశం మరిచిపోలేని గాయాలు. కానీ ఆ గాయాలు మానుతున్నాయి. పీడిత వర్గాల హక్కుల కోసం పోరాడుతున్నామనే ముసుగులో అడవులను తమ రాజ్యంగా మార్చుకున్న మావోయిస్టులు, చివరికి అమాయక యువతను తుపాకీ దారి పట్టించి మరణాలకు కారణమయ్యారు. గత యైబై ఏళ్లలో వేలాది ఆదివాసి, దళిత, బహుజన యువత మావోయిజం అనే మాయలోపడి అకాల మరణం చెందారు. ఈ రక్తపాతం ఎవరి కోసం ఏ సిద్ధాంతం కోసం ఎవరి భవిష్యత్తు కోసం.. అధునాతన యుగంలో సాయుధ పోరాటం ఏ సమస్యకూ సమాధానం కాదు. అభివృద్ధి కావాలంటే తుపాకీలు కాదు.. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, మార్కెట్లు, ఇన్నోవేషన్ సెంటర్లు కావాలి. మావోయిజం ఇవేవీ ఇవ్వలేదు. పైగా దేశాన్ని దశాబ్దాల వెనక్కి లాక్కెళ్లింది. మావోయిస్టు కార్యకలాపాలు దాదాపుగా కనుమరుగయ్యే దశకు చేరుకోవటం మంచిదే. ఏ సిద్ధాంతమైన కాలంతో పాటు మారాలి. సమకాలీన పరిస్థితులను అవలోకనం చేసుకోవాలి. అందుకు అనుగుణంగా మనం తీసుకునే నిర్ణయాలు సమాజానికి మేలు చేకూర్చేలా ఉండాలి. వందేళ్ల క్రితం, యాభై ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవు. కూడు, గూడు, గుడ్డ నినాదాలు ప్రస్తుతం జనబాహుళ్యంలో లేనే లేవు. ఆశించిన దానికన్నా ఎన్నో రెట్లు ప్రజల జీవితాల్లో మార్పులు వచ్చాయి. మెజార్టీ ప్రజలు సంతృప్త జీవితాన్ని గడుపుతున్నారు. ఇంకా కొంత వెనకబాటు అక్కడక్కడా ఉన్నా.... వారి భద్రత, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు నిరంతరం శ్రమిస్తూనే ఉన్నాయి. ఓ స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఈ దేశంలోని పౌరులంతా గౌరవంగా, గర్వంగా బతికేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉంది. ప్రస్తుతం దేశంలోని పరిస్థితులే అందుకు ఉదాహరణ.

### మావోయిస్టుల భాగస్వామ్యం

మరింత అభివృద్ధి కోసం మావోయిస్టులూ ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయాలి. ఏ సిద్ధాంతమైనా కాలంతోపాటు మారాల్సిందే. మావోయిస్టు రహిత భారత్ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ప్రణాళికలు విజయం సాధించాయి. హార్ట్ అండ్ మైండ్ స్ట్రాటజీ ద్వారా గ్రామస్తుల విశ్వాసాన్ని పొందడం, వారికి అభివృద్ధి ప్రయోజనాలు అందించటం తద్వారా మావోయిస్టులు కల్పించిన భయాన్ని తొలగించడంలో విజయం సాధించాయి. అడవిలో మొదటిసారి వచ్చిన మొబైల్ నెట్‌వర్క్, గ్రామంలో మొదటిసారి వచ్చిన రహదారి, మొదటిసారి వచ్చిన వైద్య శిబిరండ ఇవన్నీ గ్రామస్తుల జీవితాన్ని మార్చాయి. గ్రామాల్లో విద్య, వైద్యం, నీరు, రహదారులు, ఉచిత గ్యాస్, డిజిటల్ కనెక్టివిటీ... అన్నీ కలిసి ఒక నూతన ఆత్మవిశ్వాసాన్ని సృష్టించాయి. ఈ మార్పులన్నీ మావోయిస్టు విముక్త భారత్ కు బాటలు వేశాయి. ఇక త్వరలోనే మావోయిస్టు విముక్త భారత్ దిశగా భారత్ నిలబడటం ఖాయం.

### ప్రజాస్వామ్య వికాసం

భారతదేశం నేడు ప్రపంచానికి మార్గదర్శకంగా దిశగా ఎదుగుతోంది. అంతరిక్ష పరిశోధనా సాంకేతికత, డిజిటల్ పాలన, గ్రామీణ కనెక్టివిటీ, గ్రీన్ ఎనర్జీ, స్టార్టప్ ఎకోసిస్టమ్, సహా ప్రతి అంశంలోనూ మూడు రంగుల జెండా రెపరెపలాడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ వేగాన్ని అడ్డుకునే శక్తులు ఎప్పటికీ ఓడిపోతూనే ఉంటాయి. ఇకపై మావోయిజం కాదు... అభివృద్ధి చరిత్ర రాయబోతుంది. అసహజ హింస కాదు... ప్రజాస్వామ్య వికాసమే దేశాన్ని ముందుకు నడపబోతుంది. స్వర్ణయుగం కేవలం కళ కాదు. సనాతన మూలాలున్న ఆధునిక భారతదేశం దాన్ని ఆహ్వానిస్తోంది. అదే నూతన భారతం. అదే మోదీ యుగం., అదే ప్రజల ఆశయం. ఈ

# మూసీ అందాలా.. రియల్టీ దందాలా!

**కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాకోరుగా మారిపోయింది. మూసీ పరివాహక ప్రాంతాల్లోని జనావాసాలపై కన్నేసింది. సర్వేలు, తాఖీదులు,**

కూల్చివేతలు, స్వాధీనాల పేరుతో హైదరాబాద్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, హిల్ట్ పాలసీ,గాంధీ సరోవర్‌డ పేరు ఏదైనా ఆ పథకాల వెనుక ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ దందా దాగి ఉన్నదనే అనుమానాలు బలపడుతున్నాయి. కాంగ్రెస్ పాలకులు రాష్ట్ర ఆదాయాన్ని పెంచాల్సిన మార్గాలు అన్వేషించకుండా ప్రభుత్వ భూములను ఎడాపెడా వేలం వేయడం నిత్యకృత్యమైపోయింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములను రాత్రికి రాత్రి కబళించాలని చూసిన ప్రభుత్వ పెద్దలు, హైకోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గక తప్పలేదు. ఇక ఫార్మాసిటీకి సేకరించిన 14 వేల ఎకరాల భూమిని ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చేసింది. పారిశ్రామిక వాడల భూముల కోసం హిల్ట్ పాలసీ తెచ్చింది. ఇప్పుడు గాంధీ సరోవర్ పేరుతో మరో కొత్త ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకొచ్చింది. మూసీ నది అందంగా ఉండాలని, కాలుష్యం, దుర్వాసన లేని నదీ జలాలు నిరంతరం ప్రవహించాలని అందరికీ ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం సుందరీకరణకు ముందు చేపట్టవలసిన పనులు ఎన్నో ఉన్నాయి. మూసీ నీటిని శుద్ధి చేయడానికి అవసరమైన ప్లాంట్లు నెలకొల్పాలి. పరిశ్రమల నుంచి వెలువడుతున్న రసాయనాలు, వ్యర్థాలు, డ్రైనేజీ కలవకుండా నియంత్రించాలి. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను గోదావరి నీళ్లతో నింపి ఏడాది పొడవునా ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాలి. ఒకవేళ మురికివాడల్లో నివసించే ప్రజలను ఖాళీ చేయించాల్సి వస్తే, వారికి ఆమోదయోగ్యమైన, ప్రత్యామ్నాయ గృహ సౌకర్యాన్ని కల్పించాలి. ఆ తర్వాత మాత్రమే ప్రభుత్వం అడుగు ముందుకేయాలి.



కేసీఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించింది. నదీ జలాల శుద్ధి కోసం 38 సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను పూర్తిచేసి, మరో 94 ప్లాంట్ల పనులను 80 శాతం పూర్తి చేసింది. కొండపోచమ్మ సాగర్ నుంచి 30 టీఎంసీల నీళ్లను ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు తరలించే ప్రణాళిక రూపొందించింది. మూసీకి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూముల్లో సుందరీకరణ పనులు చేపట్టింది. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నది. కానీ అందుకు భిన్నంగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నది. భూములు ఇస్తారా చస్తారా అన్నట్టు వ్యవహరిస్తున్నది. నదీ గమన వైశాల్యాన్ని గుర్తించి స్థిరీకరించకుండా సంబంధం లేని దూరప్రాంతాల్లోనూ సర్వే నిర్వహిస్తున్నది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణ అంశంపై మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు 15 టీఎంసీలు, మూసీ ప్రక్షాళనకు 5 టీఎంసీల గోదావరి జలాలు తరలిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ జలాలు కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన కొండపోచమ్మ సాగర్ నుంచి తరలిస్తున్న విషయాన్ని మాత్రం దాచి పెట్టారు. ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ మొదలుకొని కరెంట్, నల్లా, రోడ్డు, డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ వంటి అనుమతులతో దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రజలపై కాంగ్రెస్ సర్కార్ హైడ్రాను ఉసిగొల్పడం తప్ప ఉభయ తారకమైన పరిష్కారాన్ని ఏనాడూ ఆలోచించలేదు. హైడ్రా చర్యలపై న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా, ఆగ్రహం వ్యక్తం చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేకపోవడం బాధాకరం. కాంగ్రెస్ పాలకులు రాష్ట్ర ఆదాయాన్ని పెంచాల్సిన మార్గాలు అన్వేషించకుండా ప్రభుత్వ భూములను ఎడాపెడా వేలం వేయడం నిత్యకృత్యమైపోయింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములను రాత్రికి రాత్రి కబళించాలని చూసిన ప్రభుత్వ పెద్దలు, హైకోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గక తప్పలేదు. ఇక ఫార్మాసిటీకి సేకరించిన 14 వేల ఎకరాల భూమిని ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చేసింది. పారిశ్రామికవాడల భూముల కోసం హిల్ట్ పాలసీ తెచ్చింది. ఇప్పుడు గాంధీ సరోవర్ పేరుతో మరో కొత్త ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్ ప్రాంతంలో ఉన్న బాపూఘాట్ వద్ద ఈసీ, మూసీ నదులు కలిసే చోట గాంధీజీ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అక్కడికి ఎగువన మూసీ, ఈసీ నదులపై నిర్మించిన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వరకు మధ్య గల 21 కిలోమీటర్ల నదుల పరీవాహక ప్రాంతాలను కలిపి గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ మేరకు అక్కడక్కడ ఉన్న రక్షణ శాఖ భూములు అప్పగించాలని ఆ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. వాస్తవానికి బాపూఘాట్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వరకు ఉన్న ముక్కోణ ప్రాంత మధ్య భూములన్నీ అత్యంత విలువైనవే. ఆ ప్రాంతాల్లో గజం ధర లక్షల్లో ఉంటుంది. ప్రభుత్వ భూములను వేలం వేసిన క్రమంలో ఆ ప్రాంతాల్లో ఎకరా వంద నుంచి రూ. 200 కోట్ల వరకు పలికింది. ఆ వేలం పాటలో పలికిన ధరలో పోల్చుకున్నప్పుడు ప్రభుత్వం తమ భూములకు మాత్రం నామమాత్రపు పరిహారం విలువ కట్టడం అన్యాయమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం



# చదువులో ఇద్దరూ ఇద్దరే

## విజయ్, రష్మికల డిగ్రీలపై సోషల్ మీడియా షేర్

టాలీవుడ్ ప్రేమజంట విజయ్ దేవరకొండ- రష్మిక మంధాన ఫిబ్రవరి 26న పెళ్లి బంధంలోకి అడుగు పెట్టబోతున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ లో వీరి వివాహ వేడుకలు జరుగుతున్నాయి. ఇప్పటికే కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి ఈ జంట అక్కడికి చేరుకుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరి వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా విద్యాభ్యాసానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల్లోకి రాకముందు విజయ్, రష్మిక ఇద్దరూ తమ చదువును పూర్తి చేసి తర్వాతే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. విజయ్ దేవరకొండ తొలుత హైదరాబాద్‌లోని లోకల్ స్కూల్‌లో చదివారు. ఆ తర్వాత పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హయర్ సెకండరీ స్కూల్లో హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి వరకు చదివారు. అనంతరం హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ పూర్తి చేశారు. తర్వాత హైదరాబాద్‌లోని భద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో కామర్స్ డిగ్రీ చేశారు. డిగ్రీ పూర్తయ్యాకే సినిమా

రంగంలోకి అడుగుపెట్టారు. మొదట క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి, తరువాత 'పెళ్లిచూపులు' సినిమాతో హీరోగా గుర్తింపు పొందారు. ఇక రష్మిక మందన్న మొదట కూర్గ్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత గొనికొప్పలోని స్కూల్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు.అనంతరం బెంగుళూరులోని ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సైన్స్ అండ్ కామర్స్ లో సైకాలజీ, జర్నలిజం, ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ చేశారు. కాలేజీ రోజుల నుంచే మోడలింగ్ ప్రారంభించిన రష్మిక, తరువాత కన్నడ చిత్రం కిరిక్ పార్టీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా సక్సెస్‌తో దక్షిణాది ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఇలా విజయ్ ? రష్మిక ఇద్దరూ డిగ్రీ పూర్తిచేసి తర్వాతే

సినిమాల్లోకి వచ్చారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో స్టార్ హోదాలో కొనసాగుతున్నారు. ఇప్పుడు పెళ్లి బంధంతో ఒకటవుతున్న ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వెడ్డింగ్ ఫోటోల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చదువులోనూ మెరుపులు మెరిపించిన ఈ స్టార్ కపుల్? జీవితంలోనూ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగించాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.

# మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః




తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

# కొత్త తిరుపతిని చూస్తారు: దర్శకుడు అజయ్ భూపతి




'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తిరుపతి నేపథ్యంలో అజయ్ భూపతి శైలిలో ఎంత 'రా' అండ్ 'రస్టిక్'గా ఉండబోతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్దార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.





# అక్షయ్ మాటలు నాలో ధైర్యాన్ని నింపాయి: మృణాల్ ఠాకూర్

శరీరాకృతి ఎలా ఉన్నప్పటికీ.. ముందుగా మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరులు కూడా విలువిస్తారంటోంది హీరోయిన్ మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె గతంలో శరీర బరువు కారణంగా ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి మాట్లాడారు. అది తన ఆత్మవిశ్వాసాన్ని, మానసిక ఆరోగ్యాన్ని ఎంతగా ప్రభావితం చేసిందో పంచుకున్నారు. వాటిని పట్టించుకోవడం మానేసిన తర్వాత హీరో అక్షయ్ కుమార్ సలహా తనలో ధైర్యాన్ని నింపిందని వెల్లడించారు. "నాకు ఇంకా ఆ రోజులు గుర్తున్నాయి. ఏడుస్తూ నిద్రపోయి.. వాచిన కళ్లతో మేల్కొన్న రోజులు చాలానే ఉన్నాయి. శరీరాకృతి కోసం అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాకు నేను చెప్పుకునేదాన్ని. కానీ, నిరంతరం చేసే వ్యాఖ్యలు నన్ను నేను ప్రశ్నించుకునేలా ఉండేవి. దాన్ని అధిగమించడానికి చాలా ధైర్యం కావాలి. అప్పట్లో నా చుట్టూ ఉండేవారు కూడా నన్ను ట్రోల్ చేసేవారు. కానీ, ఒక రోజు జిమ్‌కు వెళ్లినపుడు సన్నగా ఉన్న ఓ అమ్మాయి నా దగ్గరికి వచ్చి 'నేను మీలాగా మారాలంటే ఏం చేయాల'ని అడిగింది. అప్పుడే అర్థమైంది. మనం ఎలా ఉన్నా నచ్చేవాళ్లకు నచ్చుతామని. ముందు మనల్ని మనం ప్రేమించుకోవాలి. ఇతరులు అభిప్రాయాల కోసం చూడకూడదు. మనకు మనం అలా ఇచ్చుకునే గౌరవమే మనకు ఇతరులలో విలువనిస్తుంది. ఓ సందర్భంలో అక్షయ్ కుమార్ ఇచ్చిన సలహా తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. 'ట్రోల్స్ పట్టించుకోకుండా మీరు మీలానే ఉండే స్వభావం బావుంది. ఇలానే చుట్టూ వేలమంది ట్రోల్స్ చేసిన అవేవి వినకుండా కొనసాగాలి. సినిమాలో పాత్ర కోసం సన్నగా మారాల్సి వస్తేనే మారాల'ని చెప్పారు. అప్పుడు ఆ మాటలు నాలో ధైర్యాన్ని నింపాయి. వాటినే అనుసరిస్తున్నాను" అని అన్నారు. ఇటీవలే 'దో దివానే సెహర్ మే' చిత్రంలో కనిపించిన మృణాల్.. త్వరలోనే అడివి శేష్ సరసన 'డెకాయిట్' సినిమాతో థియేటర్లలో ప్రేక్షకుల్ని పలకరించనుంది.

## ఈ పండ్లను రోజూ తింటే మీ గుండె సేఫ్..

# హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు



హైదరాబ్నాద్//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో గుండె ఒకటి. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. కానీ ప్రస్తుత కాలంలో చాలా మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. గుండెపోటు, స్ట్రోక్ ల కారణంగా ప్రాణాలను కోల్పోతున్నారు. కనుక గుండె ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యంగా ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లతో నిండిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పోషకాలన్ని కలిగి ఉన్న ఆహారాల్లో పండ్లు కూడా ఒకటి. పండ్లను తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. గుండె ఆరోగ్యాన్ని సంరక్షించడంలో సహాయపడే పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

బెర్రీలు, యాపిల్ పండ్లు..

గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో బెర్రీ జాతికి చెందిన పండ్లు ఎంతో సహాయపడతాయి. బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, రాస్ప్బెర్రీ వంటి పండ్లు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఆంథోసైనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి గుండె ప్రమాదాలను తగ్గించడంలో దోహదపడతాయి. ఈ పండ్లను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. స్మూతీ, పెరుగు, ఓట్ మీల్ వంటి వాటితో ఈ పండ్లను కలిపి తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆపిల్ పండ్లు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ఈ ఫైబర్ సహాయపడుతుంది. ఆపిల్స్ పాలీఫినాల్స్ ను కూడా కలిగి ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించే ప్రభావాలను కలిగి ఉంటాయి. ఆపిల్ ను తొక్కతో సహా కలిపి తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

అవకాడో, నారింజ పండ్లు..

అవకాడోలు మోనోశాచురేటెడ్ కొవ్వులను కలిగి ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో అవసరం. వీటిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది. అవకాడోలను తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. హోల్ గ్రెయిన్ టోస్ట్ లతో, సలాడ్స్, స్మూతీ వంటి వాటితో అవకాడోలను కలిపి తీసుకోవచ్చు. నారింజ పండ్లు గుండె ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడతాయి. వీటిలో విటమిన్ సి, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ధమనుల ధృడత్వాన్ని తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. తాజా నారింజ పండ్ల రసాన్ని తీసుకోవడం లేదా నారింజ పండ్లను నేరుగా నమిలి తినడం వంటివి చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

దానిమ్మ పండ్లు..

ఇక దానిమ్మ పండ్లు కూడా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో దోహదపడతాయి. దానిమ్మ పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ప్యూనికాలాజిన్లు ఉంటాయి. ఇవి ధమనుల్లో అడ్డంకులు ఏర్పడకుండా కాపాడడంలో, రక్తప్రవాహాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. సలాడ్లు లేదా పెరుగు మీద దానిమ్మ గింజలను చల్లి తీసుకోవడం ద్వారా, స్వచ్ఛమైన దానిమ్మ పండ్ల రసాన్ని తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ఈ విధమైన పండ్లను రోజూ ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# చలి కారణంగా వ్యాయామం చేయలేకపోతున్నారా .. ఈ టిప్స్ మీకోసమే!

అసలే చలికాలం. వ్యాయామం చేయాలని ఉన్నా చాలామంది చలి కారణంగా నిద్రలేవలేకపోతారు. మరికొందరు టైమ్ సెట్ అవ్వట్లేదని ఎక్సర్‌సైజ్ మానేస్తుంటారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనే హెల్తీగా, ఫిట్‌గా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా రోజువారీ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. అవేమిటి? ఎలాంటి బెనిఫిట్స్ ఉంటాయో చూద్దాం. లివ్యాయామాలు చేయలేనివారు, సరైన ఆహార నియమాలు పాటించేలేని పరిస్థితుల్లో.. మీ రోజువారీ డైట్‌లో అధిక చక్కెరలను తగ్గించినా మంచి ఫలితం ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే చక్కెరలో, తియ్యటి ఆహారాలు, పానీయాలలో ఫ్రక్టోజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్సులిన్ నిరోధకతకు, మెటబాలిక్ సిండ్రోమ్, ఫ్యాటీ లివర్ వంటి వ్యాధులకు కారణం అవుతుంది. అట్లనే షుగర్ రిలేటెడ్ ఆహారాలు ఎక్కువగా తీసుకోవడంవల్ల అందులోని సుక్రోజ్ అండ్ ఫ్రక్టోజ్ సమ్మేళనాలు ఊబకాయం, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బుల ముప్పును పెంచుతాయి. కాబట్టి వాటిని తగ్గించాలంటున్నారు నిపుణులు. లిడైట్‌లో షుగర్ తగ్గించడంవల్ల కలిగే బెనిఫిట్స్ గురించి చూస్తే రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉంటాయి. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాకుండా మీ రొటీన్ నుంచి షుగర్‌ను తగ్గించడంవల్ల డైజెస్టివ్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. కేలరీలు ఆటోమేటిగ్గా బర్న్ అవుతాయి. దీంతో బాడీలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోయే చాన్స్ ఉంటుంది. కాబట్టి అధిక బరువు కూడా తగ్గుతారు. లిఅధిక చక్కెరలు కలిగిన పదార్థాలు మానేయడంవల్ల ముఖంలో వృద్ధాప్య ఛాయలు, మొటిమలు వంటివి దూరం అవుతాయని. యంగెస్ట్ లుక్ వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అట్లనే టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయి. దంతాలు పుచ్చిపోవడం, నోటి దుర్వాసన వంటివి రావు. స్ట్రెస్, యాంగ్జైటీస్, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా దూరం అవుతాయి. అయితే ఎల్లప్పుడూ వ్యాయామాలు చేయకపోవడం మాత్రం మంచిది కాదు. శారీరక శ్రమ ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారు. అప్పుడప్పుడూ కొన్ని రోజులు లేదా అనారోగ్యాల కారణంగానో, చలి కారణంగానో ఫిజికల్ యాక్టివిటీస్‌లో పాల్గొనని వారు ఈ విధమైన ఆహారాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. లిగమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

# గ్రీన్ టీ తాగుతున్నారా.. ప్రతీ కప్పులో ప్రమాదం పొంచి ఉంది జాగ్రత్త..!

ఒకప్పుడు టీ పౌడర్ వేసి మాత్రమే టీ తయారు చేసేవారు. గ్రీన్ టీ కూడా తేయాకుల్ని నీటిలో మరిగించి చేసేవారు. కానీ ఇటీవల కొత్త ట్రెండ్ ముందుకొచ్చింది. ఏంటంటే.. గ్రీన్ టీ, మిల్క్ టీ వంటివి తాగేటప్పుడు దారంతో కట్టి ఉన్న చిన్నపాటి ప్రీమియం టీ బ్యాగులను వాటిలో ముంచుతూ తాగుతుంటారు. ఎందుకంటే అందులో తేయాకు ఉంటుంది. అంటే టీ ఉడికించేటప్పుడు వేసే పౌడర్‌కు బదులుగా కప్పులో తాగుతున్నప్పుడు అప్పటికప్పుడు ఇలా ముంచేస్తే తేయాకు ద్వారా కలిగే ప్రయోజనాలు మరింత ప్రభావవంతంగా ఉంటాయని చెబుతుంటారు. కానీ వాస్తవానికి ఇది ప్రమాదకరమని కెనడాలోని మ్యాగిల్ యూనివర్సిట పరిశోధకులు జరిపిన అధ్యయనంలో వెల్లడైంది. ప్రీమియం టీ బ్యాగులు ముంచిన టీలో మైక్రోప్లాస్టిక్‌లు చేరి ఆరోగ్యానికి హాని చేస్తాయని తేలింది. ప్రతీ కప్పు ప్రమాదమే.. వేడి వేడి గ్రీన్ టీలో కానీ, పాలల్లో కానీ ప్రీమియం టీ బ్యాగును ముంచుతూ.. ఆ సువాసను ఆస్వాదిస్తూ చాయ్ తాగడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. ఇది అద్భుతంగా అనిపించవచ్చు. కానీ వాస్తవం చాలా ఆందోళనకరం అంటున్నారు పరిశోధకులు. ఎందుకంటే.. ఈ ప్రీమియం ప్లాస్టిక్ టీబ్యాగ్‌ను ముంచడంవల్ల మీరు తాగుతున్న ప్రతీ కప్పు టీలో 11.6 బిలియన్ మైక్రోప్లాస్టిక్‌ల(566 కోట్లు)ను 3.1 బిలియన్ నానోప్లాస్టిక్‌లను విడుదల చేస్తుంది. ఈ విషయాన్ని పరిశోధకులు ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీతో గుర్తించారు. ఇవి టీబ్యాగ్ తయారీకోసం ఉపయోగించే నైలాన్, పాలిస్టర్ మెటీరియల్స్ నుంచి వస్తున్నట్లు కనుగొన్నారు. కొందరు వీటి తయారీ పూర్తిగా బయోడిగ్రేబుల్ అని చెబుతున్నప్పటికీ పరిశోధనలు మాత్రం అది వాస్తవం కాదంటున్నాయి. చాలావరకు వాటిలో %ూూా అనే ప్లాస్టిక్ ఉంటున్నట్లు పేర్కొంటున్నాయి. ఏం జరుగుతుంది? ప్రీమియం టీ బ్యాగులను టీలో ముంచి తాగడంవల్ల వాటి నుంచి వెలువడే మైక్రోప్లాస్టిక్‌లు టీ ద్వారా శరీరంలోకి ప్రవేశించి ఆరోగ్యానికి హాని చేస్తాయి. జన్యు లోపాలకు, రీ ప్రొడక్టివ్ సమస్యలకు దారితీస్తాయి. అంతేకాకుండా రక్తం, ఊపిరితిత్తులు, ఇమ్యూన్ సిస్టమ్‌ను ప్రభావితం చేస్తాయి. రక్తంలో కలిసి పోవడంవల్ల అనారోగ్యాలకు, హార్మోన్ల అసమతుల్యతకు, క్యాన్సర్లకు కారణం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. 2024లో బార్సిలోనా యూనివర్సిటీ అధ్యయనం కూడా ప్రీమియం టీ బ్యాగుల్లోని మైక్రోప్లాస్టిక్స్ మానవ కణాల్లోకి చేరి గట్ బారియర్‌ను దెబ్బతీస్తాయని చెప్పింది.

# మెదడు సామర్థ్యాన్ని పెంచే ఆహారాలు.. రోజంతా యాక్టివ్‌గా ఉండాలంటే కావాల్సింది ఇవే..

మనం ఏ పని చేయాలన్నా ముందు ఆరోగ్యంగా, ఎనర్జిటిక్‌గా ఉండాలంటారు నిపుణులు. శరీర భాగాలతోపాటు మెదడు సామర్థ్యం చాలా ముఖ్యమని, అప్పుడే రోజంతా యాక్టివ్‌గా ఉండగలమని, సమర్థవంతంగా పనిచేయగమని చెబుతుంటారు. అయితే అందుకోసం కొన్ని రకాల ఆహారాలు తప్పక తీసుకోవాలని సూచిస్తుంటారు. ఎందుకంటే ఆహార నాళానికి, మెదడుకు మధ్య అనుసంధాన వ్యస్థ ఉంటుంది. కాబట్టి మెదడుకు మేలు ఆహార పదార్థాలు అందుకు దోహదం చేస్తాయని అమెరికాలోని హర్వర్డ్ మెడికల్ కాలేజ్‌కు చెందిన న్యూట్రీషనల్ సైకియాట్రిస్టుల అధ్యయనం పేర్కొన్నది. పైగా మెదడు, పేగులు ఒకే ఎంబ్రియానిక్ కణాల నుంచి తయారవడం కూడా ఇందుకు కారణంగా పేర్కొంటున్నారు. వీటిమధ్య సమాచార మార్పిడి కొన్ని రసాయనిక చర్యలపై ఆధారపడి జరుగడంవల్ల ఇక్కడ ఆహారాలు కీలకపాత్ర పోషిస్తాయి.

# గోదావరిఖనిలో సీఐ ఇంద్రసేనారెడ్డి వ్యవహారం దుమారం...

## న్యాయవాదుల నిరసనలు రాజధానికి, హైకోర్టు వరకూ చేరిన వివాదం...

గోదావరిఖని//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఆయన గన్‌మెన్ ప్రవీణ్ వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసి ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. స్థానికంగా ప్రారంభమైన ఈ ఘర్షణ గల్లీ గొడవ స్థాయిని దాటి రాజధాని వరకు చేరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళనలకు దిగడంతో న్యాయ వ్యవస్థ కార్యకలాపాలపై కూడా ప్రభావం పడుతోంది. ఈనెల 10వ తేదీన గోదావరిఖని ఎల్‌బీనగర్ పరిధిలో చోటుచేసుకున్న ఘటనతో వివాదానికి నాంది పలికింది. న్యాయవాది తిలక్‌పై సీఐ ఇంద్రసేనారెడ్డి దురుసుగా ప్రవర్తించారని, అదే సమయంలో ఆయన గన్‌మెన్ ప్రవీణ్ భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయవాదులు గోదావరిఖని కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. న్యాయవాదుల వాదన ప్రకారం, విధి నిర్వహణలో ఉన్న తమ సహచరుడిపై అధికార దుర్వినియోగంతో ప్రవర్తించడమే కాకుండా దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఘటన అనంతరం గోదావరిఖని బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించి సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. చర్యలు తీసుకునే వరకు విధులను బహిష్కరించాలని ఏకగ్రీవంగా



నిర్ణయించింది. దాంతో కోర్టు కార్యకలాపాలు కొంతవరకు నిలిచి పోయాయి. పలువురు కేసులు వాయిదా పడటంతో న్యాయవాదులు, న్యాయవిధులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే మొదటి



ఘటన కాదని, గతంలోనూ సీఐ ఇంద్రసేనారెడ్డి న్యాయవాదులతో ఘర్షణలకు దిగిన సందర్భాలు ఉన్నాయని బార్ సభ్యులు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు సుమారు 12 ఘటనల్లో ఆయన పేరు వినిపించినప్పటికీ ఉన్నతాధికారులు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇదే అంశం ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది. ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగిపై చిన్న ఆరోపణ వచ్చినా వెంటనే విచారణ చేపట్టి సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకునే అధికారులు, వరుస ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐపై ఎందుకు మౌనం పాటిస్తున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్థానికంగా చేసిన ఫిర్యాదులకు స్పందన రాకపోవడంతో న్యాయవాదులు రాజధాని బాట పట్టారు. హైదరాబాదులో డిజిపి, ఐజీ అధికారులను కలిసి పూర్తి వివరాలతో ఫిర్యాదు సమర్పించారు. అంతేకాకుండా ఈ వ్యవహారంపై హైకోర్టులో కూడా పిటిషన్ దాఖలు చేశారు. న్యాయ పరమైన చర్యల ద్వారా న్యాయం సాధించాలనే ఉద్దేశంతో ముందడుగు వేశారు. దీంతో గోదావరిఖనిలో ప్రారంభమైన వివాదం రాష్ట్ర స్థాయికి చేరింది. ఈ పరిణామాల మధ్య సీఐ ఇంద్రసేనారెడ్డి వైఖరిపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆయన కఠినంగా విధులు నిర్వర్తించే అధికారి అని చెబుతుండగా, మరికొందరు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. అయితే న్యాయవాదుల సంఘం మాత్రం తాము ఎలాంటి రాజీకి సిద్ధంగా లేమని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, వివాదాన్ని సద్దుమణిగించేందుకు



కొంతమంది మధ్యవర్తుల ద్వారా రాజీ చర్చలు జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వినికిడి. అయితే అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ఈ ప్రయత్నాలు ఫలిస్తాయా లేదా అన్నది తెలియాల్సి ఉంది. న్యాయవాదుల సంఘం మాత్రం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తోంది. పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఘటనపై అంతర్గత విచారణ జరుగుతోందని అనధికారిక సమాచారం ఉన్నప్పటికీ, స్పష్టత లేకపోవడం వల్ల అనుమానాలు మరింత పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదులు, పోలీసులు రెండూ కీలక స్థంభాలు. ఈ రెండు వర్గాల మధ్య తలెత్తిన విభేదాలు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం గోదావరిఖనిలో పరిస్థితి ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. కోర్టు ప్రాంగణం, పోలీస్ స్టేషన్ పరిసరాల్లో పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. న్యాయవాదుల నిరసనలకు పలు ప్రజాసంఘాలు మద్దతు ప్రకటిస్తున్నాయి. ఈ వివాదం చివరకు ఎటు దారి తీస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది. న్యాయవాదుల పోరాటం ఫలిస్తుందా ఉన్నతాధికారులు సీఐపై చర్యలు తీసుకుంటారా? లేక రాజీ చర్చలతో వ్యవహారం ముగుస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే. అయితే ఇప్పటివరకు జరిగిన పరిణామాలు గోదావరిఖని రాజకీయ, పరిపాలనా వర్గాల్లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజలు మాత్రం పారదర్శక విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# లోన్లీనెస్‌తో తగ్గుతున్న దీర్ఘాయుష్షు.. మహిళలపైనే ప్రభావం ఎక్కువ!

లోన్లీనెస్.. ప్రస్తుతం అనేకమందిని వేధిస్తున్న సైలెంట్ కిల్లర్ ఇది. వ్యక్తిగత సమస్యలు, సామాజిక అంశాలు, ఆర్థిక పరిస్థితులు, అనారోగ్యాలు వంటివి ఇందుకు కారణం అవుతుంటాయి. ఏది ఏమైనా ఒంటరి తనం మనిషిని మానసికంగా కృంగదీస్తుంది. చాలామంది కొంతకాలానికి రియలైజ్ అవుతుంటారు. కానీ ఇది దీర్ఘకాలికంగా కొనసాగితే మాత్రం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా దీర్ఘాయుష్షును తగ్గిస్తుంది. పురుషులకంటే ఈ ప్రభావం మహిళలపై ఎక్కువగా ఉంటోందని జర్నల్‌లో పబ్లిషైన అధ్యయనం పేర్కొంటున్నది. డీఎన్ఏలో మార్పు కూడా.. కేవలం మానసిక బాధ మాత్రమే కాదు. లోన్లీనెస్ శరీరంలోని డీఎన్ఏ ను నేరుగా దెబ్బతీస్తుంది. ముఖ్యంగా మహిళల్లో ఈ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం.. దీర్ఘకాలిక ఒంటరితనం ఉన్న స్త్రీల శరీరంలోని కణాల చివర ఉండే 'టెలోమియర్స్' అంటే డీఎన్ఏలోని రక్షణ కవచం లాంటి కణాలు చాలా త్వరగా కుంచించకుపోతాయి. ఇవి ఎంత ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంటే, శరీరం అంత యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఎప్పుడైతే అవి కుంచించుకుపోవడం లేదా తగ్గిపోవడం ప్రారంభమైతే అప్పుడు వృద్ధాప్యం వేగంగా వచ్చేస్తుంది. అంటే ఒంటరితనం అక్షరాలా మహిళల జీవిత కాలాన్ని తగ్గిస్తుందన్నమాట! మహిళలపై అధిక ప్రభావం లోన్లీనెస్ ప్రభావం పురుషులకంటే మహిళలపై ఎందుకు ఎక్కువగా ఉంటుంది అంటే.. సహజంగానే మహిళలు సంబంధాల భావోద్వేగా సంబంధాలపై. పైగా ఇక్కడ ఆక్సిటోసిన్ హార్మోన్ కీ రోల్ పోషిస్తుంది. అదే విధంగా జీవితంలో హార్మోన్ల అసమతుల్యత, గర్భధారణ, పిల్లల పెంపకం వంటి బాధ్యతల విషయంలో గృహిణులైనా, ఉద్యోగస్తులైనా ఎక్కువగా మహిళలే సఫర్ అవుతుంటారు. స్ట్రెస్ హార్మోన్లు పెరిగి, రోగ నిరోధక శక్తి తగ్గి,



టెలోమియర్స్ కణాలు త్వరగా క్షీణిస్తాయి. కాబట్టి లోన్లీనెస్ మహిళలను ఎక్కువ ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు. పరిష్కారం ఏమిటి? మానసిక ఒత్తిడికి, ఒంటరి తనానికి దారితీసే పరిస్థితుల నుంచి బయటపడటమే చక్కటి పరిష్కారం. అర్థం చేసుకునే కుంటుంబం, స్నేహితులు, సామాజిక పరిస్థితులు మరింత మేలు చేస్తాయి. సంతోషంగా గడిపే ప్రతీ క్షణం టెలోమియర్స్‌ను కాపాడుతుంది. బయోలాజికల్ ఏజింగ్‌ను నెమ్మదిస్తుంది. అందుకే స్నేహం, ప్రేమ, ఎమోషనల్ సపోర్ట్ అందించే కుటుంబం చాలా ముఖ్యం. పురుషులకంటే మహిళలకు ఇవి ఇంకా ముఖ్యం అంటున్నారు నిపుణులు. ఇది కేవలం మనసుకు ఆనందం ఇచ్చే విషయం మాత్రమే కాదని, శాస్త్రీయంగా నిరూపితమైన "యాంటీ-ఏజింగ్ మెడిసిన్" లాంటిదని చెబుతున్నారు.

# మీ ఆరోగ్యం కోసం ఈ రాగాన్ని ఆలపించండి - కీలక సూచనలు చేస్తున్న నిపుణులు!

## - మీకోసం మీరు సమయం కేటాయించుకోవాలని సూచన - పలు సింపుల్ టిప్స్ సూచిస్తున్న ఎక్స్?పర్ట్స్?

జీవితం మొత్తం కుటుంబం కోసం కష్టపడటంతోనే సరిపోతోందని మెజారిటీ జనం ఆవేదన చెందుతుంటారు. ఆఫీసు వర్క్?, దాంపత్యం, పిల్లల పెంపకం వంటివన్నీ నిర్వహించడానికి విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. అయితే.. ఈ సమస్యల్లో పడి వ్యక్తిగతానికి టైమ్ కేటాయించులేకపోతున్నారు. ఇది చాలా ముఖ్యమన్న సంగతే మర్చిపోతున్నారు. వర్క్, కుటుంబంతోపాటు, వ్యక్తిగత సమతౌల్యం కూడా చాలా అవసరమంటున్నారు నిపుణులు. ఇందుకోసం పలు సూచనలు చేస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! ఆయుష్ష పెరగాలా? - జపనీస్ టెక్నిక్ సూచిస్తున్న నిపుణులు!

2024లో 'మైండ్ ఇండియా' సంస్థ.. 18-35 ఏళ్లలోపు యువతలో "అసెస్‌మెంట్ ఆఫ్ సెల్ఫ్ కేర్ ప్రాక్టీసెస్ అమాంగ్ యంగ్ అడల్ట్స్" పేరిట ఓ అధ్యయనం నిర్వహించింది. 'లో నివేదిక ప్రచురితమైంది. యువతలో సెల్ఫ్?కేర్ మరీ అంత గొప్పగా లేదని, మధ్యస్థంగా ఉందని ఈ రిపోర్టు పేర్కొంది. వర్క్-లైఫ్ బ్యాలెన్స్ సరిగా లేదని, సోషల్ మీడియా ఒత్తిడి అధికంగా ఉందని వెల్లడించింది. మనదేశంలో మహిళలు, ఉద్యోగులు తమ కోసం తాము సమయం కేటాయించుకోవట్లేదని తెలిపింది. ఇలా చేస్తే సమాజం "స్వార్థపరులు"గా చూస్తుందేమోననే ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇలాంటి కారణాలతో భావోద్వేగాలను బ్యాలెన్స్ చేసుకోవడంలో, మానసిక ప్రశాంతతను పొందడంలో మనవాళ్లు వెనుకబడే ఉన్నారని చెబుతోంది. శరీరం: శారీరక సౌందర్యం కోసమే కాకుండా.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపైనా దృష్టిపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. సమతులాహారం, తగినంత నిద్ర, వ్యాయామం వంటివి ముఖ్యమని చెబుతున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్, తీపి, ఫ్రైడ్ ఆహారాన్ని మితంగా తీసుకోవాలంటున్నారు. 7-8 గంటల నిద్ర మానసిక స్థిరత్వానికి కీలకమని చెబుతున్నారు. రోజూ నడక లేదా యోగా చేయడం మన శరీరాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొంటున్నారు. ఒక గ్లాస్ స్మూతీ తాగాలని లేదా ఆరోగ్యకరమైన స్నాక్స్ తినాలని తెలియజేస్తున్నారు. ఇవి శక్తిని పెంచి, ఒత్తిడిని తగ్గిస్తాయని వివరిస్తున్నారు. శారీరక వ్యాయామం ఒత్తిడిని తగ్గించడానికి, మానసిక స్థితిని పెంచడానికి, అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడానికి ఒక గొప్ప మార్గం అని అధ్యయనం పేర్కొంది. భావోద్వేగాలు: మనలోని భావాలను అర్థం చేసుకోవడం, వాటిని వ్యక్తపరచడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. దీనికోసం రోజూ ఓ 5 నిమిషాలు డైరీ రాయడాన్ని అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. స్నేహితులతో గడపాలని చెబుతున్నారు. ఇవి మన మానసిక ఆరోగ్యాన్ని రక్షిస్తాయని, భావోద్వేగపరంగా సమస్థితిని ఇస్తాయని చెబుతున్నారు. స్వీయ



సంరక్షణ అంటే కేవలం లగ్జరీ జీవితం గడపడం, అందానికి ప్రాధాన్యమివ్వడం మాత్రమే కాదు. అది మన జీవనశైలితో ముడిపడి ఉంది. ఆరోగ్యకరమైన జీవితానికి ఇది చాలా అవసరం. ఉదయం లేవగానే ఒక గ్లాస్ నీళ్లు తాగడం, మధ్యాహ్నం 5 నిమిషాలు డీప్ బ్రీతింగ్, సాయంత్రం మనకు ఇష్టమైన హాబీలో 10 నిమిషాలు గడపడం... ఇలాంటి చిన్న చిన్న విషయాలే మనల్ని సంతోషంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. స్వీయ సంరక్షణ అనేది మన లైఫ్?లో ఒక ఆహ్లాదకరమైన రాగం. దాన్ని ఆలపిస్తూ, ఆస్వాదించాలి -డాక్టర్ ప్రసాదరావు, సీనియర్ మానసిక వైద్య నిపుణులు మనసు: మన మనసును హాయిగా ఉంచుకోవాలి. ఇందుకోసం పుస్తకాలు చదవడం, పజిల్స్ సాల్వ్ చేయడం లేదా మెడిటేషన్ చేయడం వంటివి చేయాలంటున్నారు నిపుణులు. కొత్త నైపుణ్యం నేర్చుకోవడం చాలా ఉపకరిస్తుందని చెబుతున్నారు. మానసిక ఒత్తిడి తీవ్రంగా ఉంటే కౌన్సెలింగ్ లేదా థెరపీని పొందొచ్చని సూచిస్తున్నారు.ˇమాజం: తోటి వాళ్లతో సత్సంబంధాలను కొనసాగించాలి. అదే సమయంలో ఆరోగ్యకరమైన హద్దులను ఏర్పాటు చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. నెగెటివ్ ప్రభావాల నుంచి దూరంగా ఉండటం, టెక్నాలజీ విరామం తీసుకోవాలని చెబుతున్నారు. రోజులో కనీసం ఒక గంట ఫోన్‌కు దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారు. వారంలో ఒక రోజు కుటుంబంతో లేదా స్నేహితులతో కాఫీ షాప్‌లో గడపాలని పేర్కొంటున్నారు. ధ్యాత్మికత: మన అంతరంగాన్ని అన్వేషించడం చాలా మేలు చేస్తుంది. ప్రార్థన, మెడిటేషన్ లేదా ప్రకృతితో సమయం గడపడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. రోజూ కాస్తంత సమయం తీసుకుని మనతో మనం గడపాలని అంటున్నారు. సూర్యోదయం చూడడం, ఇష్టమైన, నచ్చిన వ్యక్తులు, సంఘటనల గురించి రాసుకోవడం... ఇవన్నీ మనల్ని తాజాగా ఉంచుతాయని వెల్లడిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## జనసేన సభ్యత్వ ఇన్సూరెన్స్ కార్యక్రమం ప్రారంభం...




వెల్దుర్తి//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ సభ్యులకు భరోసా కల్పించే ఉద్దేశంతో "జనసేన పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ కార్యక్రమం"ను ఫిబ్రవరి 26, 2026 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ మెంబర్ ఎన్. బాబ్జి ప్రకటించారు.బుధవారం ఉదయం వెల్దుర్తిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఇన్సూరెన్స్ పథకం ప్రతి కార్యకర్తకు రక్షణ కల్పించే సమగ్ర సంక్షేమ కార్యక్రమమని వివరించారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఈ బీమా వర్తిస్తుందని, సంవత్సరంలో ఎప్పుడైనా సంభవించే చిన్నపాటి ప్రమాదాల నుంచి పెద్దపాటి ప్రమాదాలు, ప్రాణనష్టం వంటి అనుకోని సంఘటనల వరకు ఆర్థిక రక్షణ లభించేలా పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు.పార్టీ కోసం అంకితభావంతో శ్రమించే కార్యకర్తల భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని, వారి కుటుంబాలకు ధైర్యం మరియు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎన్. బాబ్జి పేర్కొన్నారు. ప్రమాదం సంభవించిన సందర్భంలో ఇన్సూరెన్స్ ద్వారా లభించే ఆర్థిక సహాయం ఆసుపత్రి ఖర్చులు, చికిత్స వ్యయాలను భరించేందుకు సహాయపడుతుందని చెప్పారు.సభ్యత్వ ఇన్సూరెన్స్ ద్వారా కార్యకర్తలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా నమ్మకంతో ముందుకు సాగగలరని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా సభ్యత్వ ఇన్సూరెన్స్ పొందాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి సభ్యుడి వెంటే జనసేన పార్టీ నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకు రావడానికి కృషి చేస్తామని ఎన్. బాబ్జి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏసీబీ తనిఖీలలో చిక్కిన మండల వ్యవసాయ అధికారి సస్పెన్షన్...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు...



పెద్దపల్లి//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : పెద్దపల్లి మండల వ్యవసాయ శాఖలో అవకతవకలపై వెలుగులోకి వచ్చిన అంశాల నేపథ్యంలో ఏసీబీ తనిఖీల్లో పట్టుబడిన మండల వ్యవసాయ అధికారి కే. అలివేణిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ చర్యతో జిల్లాలో ప్రభుత్వ శాఖల పని తీరుపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందనే సంకేతాలు వెళ్లాయి. సమాచారం మేరకు పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై అందిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు ఫిబ్రవరి 24న ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, ఆధారాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. తనిఖీల్లో నిర్ధారితమైన ప్రాథమిక అంశాల ఆధారంగా మండల వ్యవసాయ అధికారి కే. అలివేణిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించడంతో పాటు వెంటనే సస్పెన్షన్ విధించినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని, ఆ కాలంలో సంబంధిత అధికారి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను విడిచిపెట్టరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.అవసరమైన విచారణ అనంతరం తుది చర్యలు తీసుకుంటామని జిల్లా పరిపాలన పేర్కొంది.జిల్లాలో ప్రభుత్వ శాఖలలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన కోసం కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను గంభీరంగా పరిగణిస్తూ అవినీతి నిర్మూలన దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## సజావుగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు నిర్వహణ...



నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు క్రమబద్ధంగా సాగినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్. స్వామి తెలిపారు.కళాశాలలో మొత్తం 310 మంది విద్యార్థులు నమోదు కాగా, అందులో 299 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని, 11 మంది గైర్హాజరైనట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీసీ, బైపీసీతో పాటు మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, అకౌంట్స్ టెక్నీషియన్ తదితర కోర్సులకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో పర్యవేక్షణ కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు నిబంధనలను కచ్చితంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడం ఆనందదాయకమని, రాబోయే పరీక్షల రోజుల్లో కూడా ఇదే విధంగా క్రమశిక్షణ పాటించాలని ప్రిన్సిపల్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కొనసాగుతున్నట్లు సమాచారం.

## వెల్దుర్తి చిన్నారి పునర్వికకు అరుదైన వ్యాధి....

### చికిత్సకు కేంద్రం రూ.50 లక్షల ఆర్థిక సాయం...

### ఎంపీ బైరెడ్డి శబరి చొరవ ఫలితం...

### ప్రత్యేక వైద్య చికిత్సకు మార్గం సుగమం...



వెల్దుర్తి//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : కర్నూలు జిల్లా పత్తికొండ నియోజక వర్గంలోని వెల్దుర్తికి చెందిన చిన్నారి పునర్విక అరుదైన వ్యాధితో తీవ్రంగా బాధపడుతుండగా, ఆమె చికిత్స కోసం కేంద్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. ఈ విషయాన్ని ఎంపీ బైరెడ్డి శబరి వెల్లడించారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న నేపథ్యంలో పునర్విక తండ్రి సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీ బైరెడ్డి శబరి చిన్నారి వైద్య నివేదికలను సమగ్రంగా పరిశీలించి, అంశాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ చొరవతో కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్‌పీఆర్‌డీ పథకం కింద రూ.50 లక్షల నిధులను మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.ఈ నిధులతో చిన్నారికి అవసరమైన ప్రత్యేక వైద్య చికిత్స అందించేందుకు మార్గం సుగమమైందని ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు ఎంపీ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు. అరుదైన వ్యాధులతో బాధపడుతున్న పిల్లల చికిత్సకు కేంద్ర ప్రభుత్వం చూపుతున్న స్పందన అభినందనీయమని ఆమె అన్నారు. పునర్విక త్వరగా కోలుకుని ఆరోగ్యంగా సాధారణ జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎంపీ స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు కూడా కేంద్ర ప్రభుత్వం, ఎంపీ బైరెడ్డి శబరి చొరవను అభినందిస్తూ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

## వాసవి వైష్ణవి వనిత క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవం...



ఓదెల//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఓదెల మరియు వాసవి వైష్ణవి వనిత క్లబ్ ఓదెల సంయుక్త ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. జై వాసవి మాతః జై జై వాసవి మాత నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో మారుమోగింది.ఈ కార్యక్రమానికి గౌరవ గవర్నర్ బాల మోహన్ ముఖ్య అతిథిగా హాజరై, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి వాసవి కుటుంబం అందిస్తున్న సేవలను ప్రశంసించారు. చీఫ్ గెస్ట్‌గా ఇల్లందుల కిషోర్, అలాగే ఆర్‌సీ రామిడి శ్రీనివాస్, ఐపీసీ ఆఫీసర్ గంప సురేందర్, జడ్‌సీ అయితు రమేష్, ఆర్ఎస్ గుండా కేదారి, పీఓసీ ఎల్లంకి లింగమూర్తి, నూక సంతోష్, ఇల్లందకుంట వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కందెం వేణు, సెక్రటరీ చిదురాల వెంకటేశ్వర్లు తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఓదెల నూతన కమిటీగా ప్రెసిడెంట్‌గా కందెం మణితేజ,సెక్రటరీగా ఏలుగురి చైతన్య ప్రసాద్, ట్రెజరర్‌గా గర్రెపల్లి శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే వాసవి వైష్ణవి వనిత క్లబ్ ఓదెల నూతన కమిటీగా ప్రెసిడెంట్‌గా కందెం మమత, సెక్రటరీగా కందెం పద్మ, ట్రెజరర్‌గా కందెం స్వరూప ప్రమాణ స్వీకారం చేశారు.వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నూక సరిత, ట్రెజరర్ గోలి శకుంతల మరియు రెండు క్లబ్‌లకు చెందిన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, వాసవి మాత ఆశీస్సులతో సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సంకల్పించారు.భక్తిశ్రద్ధలతో, ఐక్యత సందేశంతో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిసింది.




## అసత్య ఆరోపణలు చేస్తున్న

## 6వ వార్డు కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి...



మంథని రూరల్//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : మంథని మున్సిపల్ పరిధిలో 6వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎలాంటి కాంట్రాక్టర్లను నియమించలేదని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు అసత్య ఆరోపణలు చేస్తున్న కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి మతి భ్రమించి మాట్లాడుతున్నారని వారు చేస్తున్న ఆరోపణలో ఎలాంటి నిజం లేదని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గుండ రాజు, తీగల సమ్మయ్య, పోలు శివ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేసారు. మంథని పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుధవారం మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులలో ఏ వార్డులో లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వినతి మేరకు 54 ఇండ్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించాడని అన్నారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని పూర్తి సహకారం అందిస్తామని, ఎవరైనా లబ్ధిదారులను బెదిరింపులు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. కొందరు తమ రాజకీయ లబ్ధి కోసమే అధికార కాంగ్రెస్ పార్టీని పార్టీ కార్యకర్తలను బదునం చేస్తున్నారని పోతారవేణి రాజయ్య, అట్టెం వినయ్, కొంతం శ్రీను, మోహన్, నాయని సంతు ఆరోపించారు.

## నాగర్ కర్నూల్ ఘటనపై ఖని లో

## రజక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన

### రజక చిన్నారి మృతికి సంతాపం

### నిందితులకు కఠిన శిక్షల కోసం డిమాండ్






గోదావరిఖని టౌన్// ఫిబ్రవరి 25 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ లో రజక కుటుంబంపై జరిగిన అగ్రవర్ణాల దాడిని ఖండిస్తూ రజక చిన్నారి మృతికి సంతాపంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొని సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు."పాషవిక దాడిడ బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలి" నిరసన కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దామనపల్లి రాజేశం, కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్‌లో రజక కుటుంబంపై జరిగిన దాడి పాషవిక చర్య అని తీవ్రంగా ఖండించారు. బడుగు బలహీన వర్గాలన్నీ ఐక్యవేదికగా ఈ ఘటనను ఖండించి, సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నిందితులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలి.ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించడంతో పాటు పూర్తి భద్రత కల్పించాలని కోరారు. సంఘీభావంతో పాల్గొన్న నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్, ఉపాధ్యక్షులు జాలిగపు ఐలయ్య,కంచర్ల సారయ్య,నిమ్మల సమ్మయ్య,గుండ్రాతి నారాయణ, మావురపు మల్లేష్,శనిగరపు రాజేశం, ముక్కెర శ్రీనివాస్, పొలంపల్లి సారయ్య, పసునూటి సంపత్, బిజిగిరి వెంకటరాజం, ఎజ్జ రాజయ్య,నగునూరి రాజేశం,శంకర్,నాంపల్లి సమ్మయ్య, మునుగంటి పోషం,కనకయ్య, కొమురయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## పాలెం గ్రామంలో పరిశుభ్రతకు శ్రీకారం...

### డ్రైనేజీల శుభ్రతకు ప్రత్యేక కార్యక్రమం...



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండలం పరిధిలో ఉన్న పాలెం గ్రామంలో బుధవారం పరిశుభ్రత కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. పరిశుభ్రమైన గ్రామంగా మార్చుదాం" అనే నినాదంతో గ్రామ ప్రజలు ముందుకు వచ్చి, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో ఉన్న డ్రైనేజీలను శుభ్రపరిచే పనులు చేపట్టి, వాటిలో పేరుకుపోయిన చిత్తమట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ నాయకత్వం వహించగా, ఒకటో వార్డు సభ్యురాలు, రెండో వార్డు సభ్యురాలు హేమలత స్వయంగా పాల్గొని శుభ్రత పనులను ముందుండి నడిపించారు.ఇతర వార్డు సభ్యులు, గ్రామ యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. డ్రైనేజీలలో చెత్త పేరుకుపోవడం వల్ల దోమల పెరుగుదల, వ్యాధుల వ్యాప్తి ప్రమాదం అధికమవుతుందని గ్రామ నాయకులు తెలిపారు. ఈ సమస్యలను నివారించేందుకు ముందస్తు చర్యగా ఈ శుభ్రత కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేయడంతో పాటు, చెత్తను డ్రైనేజీలలో వేయకుండా ప్రత్యేక చెత్త బుట్టల్లో వేయాలని సూచించారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. ప్రతి నెలా ఇలాంటి శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలకు తమ గ్రామం పూర్తి మద్దతు ఇస్తుందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. పాలెం గ్రామం పరిశుభ్రతలో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగం శ్రీకాంత్, మైనుద్దీన్, శ్రీనివాసులు, జమ్ముల గోపాల్ తదితరులు పాల్గొని గ్రామ ప్రజలను అభినందించారు.



## బీసీలపై అగ్రకులాల దాడులు ఆపకపోతే తిరుగుబాటు తప్పదు...

### రజకులపై దాడి జరిపిన వారిని వెంటనే 8 మందిని అరెస్టు చేసి జైలుకు పంపాలి...

### జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వం లో బిసి బృందం పర్యటన...



హైదరాబాద్/ఫిబ్రవరి 25 ఆకాంక్ష : రోజురోజు రాష్ట్రంలో బీసీలపై అగ్ర కులాల దాడులు దౌర్జన్యాలు పెరిగాయని వీటిని అరికట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతుందని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని కోరుతూ బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య జిల్లాలో నిన్న పర్యటించారు. ఈసందర్భంగా నాగర్ కర్నూల్ లో బాధితులు జరుపుతున్న దీక్షను 14 బి.సి సంఘాల నాయకులూ 200 మంది నాయకులూ కార్యకర్తలు 40 కార్లలో వెళ్ళి బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై తక్షణమే నిష్పాక్షిక, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ దారుణమైన క్రూరమైన సంఘటన చుస్తే గతంలో కారంచేడు, చుండూరు, నీరుకొండ దుర్ఘటనలు గుర్తుకొస్తున్నాయన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ పెద్ద ఎత్తున ఏకమై ఉద్యమించే ఎదురు తిరిగే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో నిన్న ఆర్. కృష్ణయ్య మరియు బి.సి సంఘ నాయకులూ స్వయంగా నాగర్కర్నూల్కు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యుల వేదనను తెలుసుకుని సంఘీభావం ప్రకటించిన వారు "చిన్నారి ప్రాణం కోల్పోయిన ఈ విషాదాన్ని సాధారణ ఘటనగా చూడరాదు. ఇది రాక్షస చర్య ఇది సమాజ మనస్సాక్షిని కదిలించిన సంఘటన" అని విమర్శించారు.ఈ ప్రతినిధి వర్గంలో ర్యాగ అరుణ్ కుమార్, నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, సతీష్, రాందేవ్, భీం రాజు, శివ కుమార్ యాదవ్, అంజి గౌడ్ తదితర నాయకులూ పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లకు

## ఇండియస్ ప్రజా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు...

### ప్రభుత్వం వెంటనే స్పందించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంరెడ్డి శివ శంకర్ రెడ్డి డిమాండ్...




విజయవాడ ఫిబ్రవరి 25 ఆకాంక్ష : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు గత కొన్ని సంవత్సరాలుగా తమ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధర్నాలకు ఆందోళనలకు మరియు విజయవాడలో చేపట్టబోయే నిరసన కార్యక్రమాలకు ఇండియస్ ప్రజా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిన్చింది.ఈసందర్భంగా ఇండియస్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంరెడ్డి శివ శంకర్ రెడ్డి ,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేస్తున్నాము.అంగన్వాడీ వర్కర్లు సమర్పించిన డిమాండ్లు న్యాయమైనవే కాకుండా అత్యవసరమైనవని స్పష్టం చేస్తున్నాము .ముఖ్యంగా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ముక్యంగా అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం ₹26,000, ఆయాలకు ₹20,000 అమలు చేయాలి.20 గ్రాట్యుటీ ఏ రిటైర్మెంట్ ప్రయోజనాలు: సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలకు గ్రాట్యుటీతో పాటు పూర్తి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి.3 పెండింగ్ బిల్లులు & బకాయిలు: పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులు, బకాయిలు వెంటనే విడుదల చేయాలి.4 ఖాళీల భర్తీ: ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.5 ప్రమోషన్లు: అర్హత ఉన్న వారికి మెరిట్ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలి.6 మెడికల్ సదుపాయాలు: అంగన్వాడీ వర్కర్లందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి.70 సమ్మర్ హాలిడేస్: ఇతర పాఠశాల ఉపాధ్యాయులతో సమానంగా అంగన్వాడీ వర్కర్లకు కూడా సమ్మర్ సెలవులు ప్రకటించాలి.8 రేషన్ కార్డులు & సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని అర్హులైన అంగన్వాడీ వర్కర్లకు రేషన్ కార్డులు, వితంతువు పెన్షన్, ఇతర రాష్ట్ర సంక్షేమ పథకాలు ఆలస్యం లేకుండా అందించాలని డిమాండ్ చేసారు.అలాగే అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి.వాటన్నింటినీ ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలి.ప్రభుత్వ విద్య బలోపేతానికి కీలక విధానంప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన పాలసీ ప్రకటించాలి:అంగన్వాడీలో చదివి, తరువాత పూర్తిగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువు కొనసాగించిన పిల్లలకు మరియు వారి కుటుంబాలకు మాత్రమే ప్రభుత్వ స్కీములు, స్కాలర్షిప్లు, సంక్షేమ ప్రయోజనాలు, భవిష్యత్ ప్రభు త్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత వర్తిస్తాయని ప్రభుత్వం అధికా రికంగా నోటిఫై చేయాలి.ప్రభుత్వ పాఠశాలలో చదవని వారికి ఈ ప్రత్యేక ప్రయోజనాలు వర్తించవని స్పష్టంగా ప్రకటించాలి.ఈ విధానం అమలు చేస్తే ప్రభుత్వ విద్యపై విశ్వాసం పెరుగుతుంది. అడ్మిషన్లు పెరుగుతాయి. గ్రామీణ విద్యా వ్యవస్థ బలపడుతుంది.గత కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్న అంగన్వాడీ వర్కర్లను ఇంకా నిర్లక్ష్యం చేస్తూ, పనిభారం పెంచుతూ ప్రభుత్వం కొనసాగితే, ఇకపై ఉపేక్షించేది లేదని శివ శంకర్ రెడ్డి గట్టిగా హెచ్చరించారు. అనంతరం గవర్నర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయడం

## పట్ల తెలంగాణ ఉద్యోగుల సంఘం హర్షం..

### అదేవిధంగా ప్రభుత్వం త్వరగా పిఆర్ సి నివేదికను సమీకరించి,

### సవరించిన జీతాల అమలు చేయాలి...

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి...



హైదరాబాద్/ఫిబ్రవరి 25 ఆకాంక్ష : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉద్యోగులకు అనుకూలమైన పథకాలకు, ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేస్తున్నందుకు తెలంగాణ ఉద్యోగుల సంఘం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపింది.హెల్త్ కార్డ్ సౌకర్యాలను అందించే విషయంలో ఆయన నాయకత్వం మరియు దయార్థమైన నిర్ణయం ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు మరియు ఆర్థిక భద్రత కల్పిస్తుందని సంఘం గౌరవ అధ్యక్షుడు ఎ. పద్మచారి, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రవీంద్ర కుమార్, జనరల్ సెక్రటరీ పి. కృష్ణ రావు ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. సురేంద్ర అధ్యక్షుడు గ్రేటర్ హైదరాబాద్ ఎస్.నర్సింగ్ రావు, , సలహాదారు పి. పవన్ కుమార్,పి. కృష్ణ మూర్తి,పి. పరమేశ్,బి. ప్రవీణ్ కుమార్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.ఈ చర్య రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులలో విశ్వాసాన్ని సృష్టించింది. తెలంగాణ ఉద్యోగుల సంఘం ప్రభుత్వం తన ఉద్యోగుల సంక్షేమం పట్ల చూపిస్తున్న అంకితభావానికి నిదర్శనమన్నారు.సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీ కృషి మరియు ప్రభుత్వం కట్టుబడిన సానుకూల సిఫార్సులను గమనిస్తూ, హెల్త్ కార్డ్ పథకం విజయవంతంగా అమలుకు తోడ్పడినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం త్వరగా (పే రివిజన్ కమిషన్) నివేదికను సమీకరించి, సవరించిన జీతాల అమలును వీలైనంత త్వరగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేవ్సారు. ఈ నివేదికను ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని,అదేవిధంగా, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ ఉన్న అన్ని ను వెంటనే విడుదల చేయమని కూడా మనవి, ఇది ఉద్యోగులు పెరుగుతున్న జీవన ఖర్చులను ఎదుర్కోవడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.

## బాసర ట్రిబుల్‌ఐటీలో ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య..!





ఆదిలాబాద్//ఫిబ్రవరి 25 ఆకాంక్ష : బాసర ట్రిపుల్ ఐటీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు నివేదించబడింది. రేవంత్ రెడ్డి పాలనలో విద్యాలయాలు మృత్యుకూపాలుగా మారుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక చోట విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడుతున్నారు. మృతురాలిది స్వస్థలం వనపర్తి జిల్లాగా గుర్తించారు. అధికారులు మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా బైంసా ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. ఈ సంఘటన విద్యార్థి సంఘాలతో పాటు, తల్లిదండ్రులలో తీవ్ర ఆందోళనను రేకెత్తించింది. పూర్తి నివేదిక మరియు అధికారిక ప్రకటనల కోసం టీవీ9 కథనాన్ని వీక్షించాల్సిందిగా కోరడమైనది. ఈ దుర్ఘటన బాసర క్యాంపస్‌లో భద్రత మరియు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. విద్యార్థుల భద్రత, శ్రేయస్సు పట్ల కళాశాల యాజమాన్యం సరైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రేమ విషయమే కారణమా..

వసంత ఆత్మహత్యకు ప్రేమ విఫలం కావడం కారణమని వైరల్ అవుతోంది. ఆమె గణేష్ అనే యువకుడ్ని ప్రేమిస్తోందని, ఆ యువకుడు తన స్వగ్రామంలో ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం. అంతకుముందు తన ఫోన్, వాట్సాప్ లో వసంత నెంబర్ బ్లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వసంత సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుందని ట్రిపుల్ ఐటీ విద్యార్థులు చెబుతున్నారు. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయాలు బయటకు రానున్నాయి.

# పెద్దపల్లి జిల్లాలో ఏఐఎఫ్‌బి పార్టీకి కొత్త ఉత్సాహం....

## జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్ నియామకం...




పెద్దపల్లి//ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి వెల్లడించారు. ఈ నియామకం తక్షణ ప్రభావంతో అమల్లోకి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని మండల, పట్టణ, గ్రామ స్థాయి కమిటీలను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని కొలిపాక శ్రీనివాస్‌కు సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు, ప్రభుత్వ విధానాలపై స్పందన వంటి అంశాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఆదేశించారు. అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలో పార్టీని మరింత విస్తరించి ప్రజలకు చేరువ చేసే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ జిల్లాలో సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. యువత, మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# మెదక్ జిల్లా పోలీసులకు 6మెడల్స్...



మెదక్//ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో సైబరాబాద్ కమిషనరేట్‌లో జరిగిన 4వ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మెదక్ జిల్లా పోలీసులు మొత్తం 6 రజత పతకాలు సాధించి సత్తా చాటారు. టెన్నిస్‌లో రాథోడ్ రమేశ్ సింగిల్స్, డబుల్స్, గ్రూప్ ఈవెంట్స్‌లో మూడు రజత పతకాలు గెలుచుకున్నారు. కబడ్డీలో భవాని, వీణ, సుష్మలతో కూడిన జట్టు మూడో స్థానాన్ని సాధించింది. మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు విజేతలను అభినందించి, వారి ప్రతిభను కొనియాడారు. పలువురి నాయకులు అభినందించారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం



మంథని//ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం మంథని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ,పరీక్షలు జరిగాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికల కళాశాలలో మొత్తం 208 మంది విద్యార్థులకు గాను 202 మంది హజరయ్యారు. బాలుర కళాశాలలో 158 మందికి గాను 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

# పెద్దపల్లి పట్టణానికి నూతన దిశ...

## మున్సిపల్ చైర్మన్‌గా నూగిళ్ళ మల్లయ్య బాధ్యతల స్వీకరణ...




పెద్దపల్లిటౌన్ //ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని నూతన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సమక్షంలో ఆయన మున్సిపల్ చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం చైర్మన్ చాంబర్‌లో ఆయన అధికార బాధ్యతలు చేపట్టారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై నూతన చైర్మన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ, కొత్త పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి చైర్మన్, కౌన్సిలర్లు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య భావోద్వేగానికి లోనయ్యారు. తాను సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఈ పట్టణ వీధుల్లో పెరిగిన వాడినని, కంచెర బావి నీళ్లు తాగి పెరిగిన తనకు ప్రజల సమస్యలు బాగా తెలుసని పేర్కొన్నారు. ఈ పదవిని అధికారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తానని, తనపై విశ్వాసం ఉంచిన ఎమ్మెల్యే విజయరమణారావుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. పట్టణ అభివృద్ధికి తన కార్యాచరణలో భాగంగా ప్రతి ఇంటికీ శుభ్రమైన తాగునీరు అందించడం, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, రోడ్లు, వీధి దీపాలు, పార్కుల ఆధునీకరణ వంటి చర్యలు చేపడతానని పేర్కొన్నారు. స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ తడి-పొడి చెత్త సేకరణను క్రమబద్ధంగా అమలు చేస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు, మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన చైర్మన్‌కు ఘన సన్మానం చేశారు.

## ఉద్యమకారుల హామీలపై హైకోర్టు గడువు నిర్ణయం స్వాగతం...




గోదావరిఖని/ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయమై హైకోర్టు ప్రభుత్వంకు ఎనిమిది వారాల గడువు విధించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపట్టిన నిరంతర పోరాటానికి సాధించిన విజయమని వారు పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామగుండం ఇంచార్జ్ పిడుగు కృష్ణ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడ నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ జేఏసీతో కలిసి వేలాది మంది ఉద్యమకారులు పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ క్రమంలో పలువురు ప్రాణత్యాగాలు చేయగా, మరికొందరు లాఠీదెబ్బలకు గురై శారీరకంగా దెబ్బతిన్నారని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు, పెన్షన్లు, బస్ పాసులు, ఆరోగ్య కార్డులు, స్థలాలు వంటి హామీలు ఇస్తామని అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా తన ఎన్నికల హామీల్లో ఉద్యమకారులకు ప్రత్యేక పథకాలను ప్రకటించినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు గడిచినా ఆ హామీలు అమలులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఒక ఉద్యమకారుడు హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు స్పందించి ఎనిమిది వారాల్లోగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు పై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. ఈ ఆదేశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే నమ్మకం తమకు ఉందని, మంత్రుల వ్యాఖ్యల ద్వారా కూడా అది స్పష్టమవుతుందని వారు పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో తెలంగాణ ఉద్యమకారులకు అనుకూలంగా వెలువడిన కోర్టు తీర్పును స్వాగతిస్తూ, కృతజ్ఞతగా కరీంనగర్‌లో ఆదివారం భారీ కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అనుముల కళావతి, పర్స స్వాతి, ఓల్లాల మల్లేష్, వీరాలాల్, రాగంశ్రీనివాస్, లలిత ఠాగూర్, రూప ఠాగూర్, సీతమ్మ, మేకల సరోజన, జనగామ స్వామి, జక్కుల తిరుపతి, సబ్బు మల్లయ్య, శాంతలక్ష్మి, కేతమ్మ, ఆమంచ గౌతమ్, గట్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన్ హెల్త్ డిజిటల్ సమగ్ర పర్యవేక్షణ పైలట్ ప్రాజెక్ట్" అమలు...





నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : తెలంగాణ రాష్ట్రంలో మానవ, పశు మరియు పర్యావరణ ఆరోగ్య సమాచారాన్ని సమగ్రంగా అనుసంధానించి వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణకు దోహదపడే "వన్ హెల్త్ ప్రాజెక్ట్ డిజిటల్ ఆధారిత సమగ్ర పర్యవేక్షణ" పైలట్ కార్యక్రమం నాగర్‌కర్నూల్ జిల్లాలో అమలు చేయబడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీ పి. అమరేందర్ తెలిపారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. జిల్లాలో మానవ ఆరోగ్యం, పశువుల ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్య రంగాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా జూనోటిక్ వ్యాధులపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ సాంకేతికత ఆధారంగా సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసి, వ్యాధుల విస్తరణను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టేలా ఈ పైలట్ ప్రాజెక్ట్ పనిచేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ)లోని వన్ హెల్త్ కేంద్రం, యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (యుఎన్‌డిపి) సంయుక్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 సెప్టెంబర్ 16న ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి భాగస్వామ్య వర్క్‌షాప్‌లో తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారని వివరించారు. డిజిటల్ టెక్నాలజీ ద్వారా సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, జంతువుల నుండి మనుషులకు వ్యాపించే జూనోటిక్ వ్యాధుల ముందస్తు గుర్తింపుకు గ్రామస్థాయి వాలంటీర్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం, వన్ హెల్త్ కార్యక్రమాలలో బహుళ శాఖల సమన్వయాన్ని బలోపేతం చేయడం, రాష్ట్రం మరియు జిల్లా స్థాయిలలో ఆరోగ్య వ్యవస్థలను బలపరచడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమం అమలవుతుందని తెలిపారు. తెలంగాణలో సంగారెడ్డి మరియు నాగర్‌కర్నూల్ జిల్లాలలో పైలట్ ప్రాజెక్ట్ అమలు చేయనుండగా, మానవ, పశు, పర్యావరణ ఆరోగ్య డేటాను అనుసంధానించే సమగ్ర డిజిటల్ పోర్టల్ అభివృద్ధి, అంతరశాఖ బృందాల సామర్థ్య వృద్ధి, కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలు, వాలంటీర్ నెట్‌వర్క్ ఏర్పాటు, వ్యాధి అంచనా నమూనాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. 2026 ఫిబ్రవరిలో రాష్ట్రం నుంచి గ్రామ స్థాయి వరకు బహుళ శాఖల అంచనాలను నిర్వహించి, ప్రస్తుత డేటా ప్రవాహం, సాంకేతిక లోపాలు, సమగ్ర ఆరోగ్య సూచికలను ఖరారు చేయనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్, కేంద్ర ప్రభుత్వ వన్ హెల్త్ సర్వీసెస్ స్పెషలిస్ట్ డాక్టర్ సంజీవ్ సైన్, యుఎన్‌డిపి కన్సల్టెంట్ డాక్టర్ అతుల్ ఆనంద్, ఎపిడెమియాలజిస్టులు డాక్టర్ కొరిదల, డాక్టర్ సయన్ రాయ్, యుఎన్‌డిపి స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ రవళి, జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ శ్రీనిజ, జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ, జీజీహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ రవి శంకర్, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, జిల్లా పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, అటవీ శాఖల ప్రతినిధులు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ తారా సింగ్, డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రఫిక్, డాక్టర్ ప్రదీప్, ఎపిడెమియాలజిస్ట్ ప్రవల్లిక, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేనయ్య, డివిఎల్ఎం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించం...





నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని స్టేట్ చాంబర్లో కుమ్మెర గ్రామ ఘటన బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు, జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంఘటనకు సంబంధించిన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, నిందితులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మరియు పోలీసు అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. బాధితులైన చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యులతో చర్చించి ఘటన వివరాలను స్వయంగా తెలుసుకున్నారు. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, నిందితులకు కఠిన శిక్షలు అమలు అయ్యే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బాధ్యతగా నిలుస్తుందని ఆయన తెలిపారు. కేసు దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ 1989" చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా ఉందని, ఎస్సీ, ఎస్టీల హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కుమ్మెర ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహాలతో మాట్లాడి బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కేసును త్వరితగతిన పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం గణేష్, మౌనికలకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే వచ్చే మూడు నెలల పాటు వారికి నిత్యవసర సరుకులు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా బాధిత కుటుంబానికి నాగర్ కర్నూల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ గృహం కేటాయించి, గణేష్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఎస్సీ, ఎస్టీ బాధితులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తూ వారి ఫిర్యాదులను ప్రాధాన్యతగా స్వీకరించి ఆలస్యం లేకుండా కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశించారు. బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారికి భద్రతాభావం కల్పించడం పోలీసుల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ జిల్లా కన్వీనర్‌గా దేవా భారతి నియామకం...

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం...



పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా మహిళ కన్వీనర్‌గా దేవా భారతిని రాష్ట్ర కమిటీ నియమించింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు వోరగంటి ఆనంద్ అధికారిక నియామక పత్రాన్ని భారతికి అందజేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోరాటాల్లో చురుగ్గా పాల్గొని, ఉద్యమానికి విశేష సేవలందించినందుకు ఆమెకు ఈ బాధ్యతలను అప్పగించినట్లు ఫోరం రాష్ట్ర నాయకత్వం వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన చారిత్రక పోరాటంలో దేవా భారతి కీలకపాత్ర పోషించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఉద్యమ దశల్లో ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా తెలంగాణ ఆకాంక్షల సాధనకై నిరంతరం కృషి చేసినందుకు గుర్తింపుగా ఈ పదవిని ఆమెకు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో మహిళా ఉద్యమకారులను సమన్వయం చేసి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, ఉద్యమ వారసత్వాన్ని కాపాడడంలో ఆమె పాత్ర ముఖ్యమని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ద్వారా సాధించిన స్వరాష్ట్రంలో ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ఫోరం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లాలో మహిళా శక్తిని సమీకరించి, ఉద్యమ స్ఫూర్తిని తదుపరి తరాలకు చేరవేయడంలో దేవా భారతి సమర్థవంతంగా పని చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సంఘం నిబంధనలకు లోబడి పనిచేస్తూ సభ్యత్వాన్ని విస్తరించడమే కాకుండా, ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. దేవా భారతి మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగల రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కనకం కొమర స్వామి, అలాగే తోటి ఉద్యమకారుల సహకారం లేకుండా ఈ స్థాయికి చేరుకోలేనని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, మహిళా ఉద్యమకారుల సాధికారత, తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమం తాలూకు లక్ష్యాలు, ఆశయాలను సాధించేందుకు సమష్టిగా కృషి చేస్తూ, కొత్త తరం యువతకు ఉద్యమ చరిత్రను తెలియజేయడం తన ప్రధాన ధ్యేయంగా ఉంటుందని ఆమె అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో మహిళా కమిటీలను ఏర్పాటు చేసి, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈనియామకం పట్ల పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులు, సామాజిక వర్గాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. దేవా భారతి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా కార్యకలాపాలు మరింత చురుకుగా సాగుతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ముర్మూర్ కొమురన్న జాతర ఘనంగా నిర్వహణ....

## విగ్రహ ప్రతిష్ఠాపన, మహోత్సవాలకు సిద్ధం...




గోదావరిఖని//ఫిబ్రవరి 25 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పరిధిలోని ముర్మూర్ గ్రామ సమీపంలో జరగనున్న ముర్మూర్ కొమురన్న జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జాతర కార్యనిర్వాహకులు గోపు ఐలయ్య యాదవ్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 66 సంవత్సరాలుగా తమ యాదవ కుటుంబం ఆధ్వర్యంలో ముర్మూర్ గ్రామానికి సమీపాన ఉన్న శ్రీమేడలాదేవి కేతమ్మ సహిత శ్రీ మల్లిఖార్జున స్వామి కళ్యాణాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. ఈ సాంప్రదాయం పట్ల భక్తుల విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈసారి జాతరను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. పురాతనంగా ఉన్న దేవాలయాలను ఆధునీకరించి కొత్త రూపు తీసుకువచ్చామని వివరించారు. ఆధునీకరించిన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించనున్నామని చెప్పారు. ఈనెల 27వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. గణపతి దేవుడు, సుబ్రహ్మణ్య స్వామి, కేతమ్మ, మేడలమ్మ, పోచమ్మ, గంగాదేవి, రేణుక ఎల్లమ్మ, ధ్వజస్తంభం సహితంగా శ్రీ మల్లిఖార్జున స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరుగుతాయని చెప్పారు. ప్రతిష్ఠాపన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు దర్శన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జాతర ప్రాంగణంలో శుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. నీటి సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. మార్చి1 మరియు 2 తేదీలలో కొమురన్న జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో భక్తి సంగీత కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. జాతర సందర్భంగా గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంలో మునిగి పోతుందని పేర్కొన్నారు. ఈ వేడుకలలో స్థానిక కళాకారులకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. భక్తుల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. పోలీసుల సహకారంతో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. భక్తులు క్రమశిక్షణతో పాల్గొనాలని కోరారు. జాతర విజయవంతానికి గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలు ప్రాంతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు. శ్రీ మల్లిఖార్జున స్వామి కృపాకటాక్షాలు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. జాతరలో పాల్గొనే వారికి ఆధ్యాత్మిక ఆనందం కలుగుతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం కంటే ఈసారి మరింత భక్తుల రద్దీ ఉండే అవకాశముందని తెలిపారు. దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. జాతర సందర్భంగా పూజా సామగ్రి విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. భక్తుల కోసం విశ్రాంతి మండపాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. స్వచ్ఛంద సేవకులు సేవలందించనున్నారని చెప్పారు. వైద్య శిబిరాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. జాతరలో భక్తులందరికీ తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరా నిరంతరం ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని భక్తులను కోరారు. జాతరలో సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. స్థానిక దేవతల పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామని చెప్పారు. జాతర విజయవంతానికి యువత భాగస్వామ్యం ముఖ్యమని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే జాతర మరింత ఘనంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ జాతర ప్రాంతీయ విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. భక్తుల విశ్వాసమే ఈ జాతర బలం అని పేర్కొన్నారు. ఈ జాతర ద్వారా గ్రామాభివృద్ధికి కూడా తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. భక్తులందరూ తప్పక హాజరై ఆశీర్వాదాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. జాతరలో పాల్గొనడం ద్వారా సంప్రదాయాలను నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గోపు ఐలయ్య యాదవ్ భక్తులకు ప్రత్యేక ఆహ్వానం అందించారు. జాతర వేడుకలను అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మేకల కొమురయ్య, అశోక్,జక్కుల తిరుపతి,అల్లం ఐలయ్య, రాగం శ్రీనివాస్ ఇతర జాతర కమిటీ సభ్యులు కూడా హాజరయ్యారు.

# ఇంటర్ పరీక్షలపై కఠిన నిఘా...

## కొల్చారం కేంద్రంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ...



మెదక్ // **ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పరీక్షల నిర్వహణ పారదర్శకంగా, కాపీయింగ్‌కు తావులేకుండా ఉండేలా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో సోమవారం కొల్చారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల మొదటి రోజు ఉదయం నుంచే కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్, అక్కడి ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల పని తీరు, ప్రశ్నాపత్రాల భద్రతా నిర్వహణ, విద్యార్థుల హాజరు నమోదు విధానం, ఆన్సర్ షీట్ల భద్రతా చర్యలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే తాగునీరు, మెడికల్ కిట్, శుభ్రమైన టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు.పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపీయింగ్‌కు తావు ఇవ్వకూడదని, విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయగలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్సర్ షీట్లు సురక్షితంగా నిల్వ చేసి, నిబంధనల ప్రకారం గమ్యస్థానాలకు తరలించే విధానంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని హెచ్చరించారు.పరీక్షా కేంద్రాల్లో పనిచేస్తున్న చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో చిన్నపాటి నిర్లక్ష్యానికీ చోటు లేకుండా పని చేయాలని సూచించారు.ఈ తనిఖీలతో జిల్లాలోని ఇతర పరీక్షా కేంద్రాల్లోనూ అప్రమత్తత పెరిగింది. పరీక్షల మొదటి రోజు మొత్తం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కొనసాగినట్లు అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులకు ఏఐసీసీ శిక్షణ తరగతులు ప్రారంభం...



నాగర్ కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** ఆల్ ఇండియన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ తరగతులు బుధవారం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి తెలంగాణ టూరిజం కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ హాజరై తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంతో పాటు ప్రజలతో అనుసంధానం పెంచుకునేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని పేర్కొన్నారు. మొత్తం పది రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణలో క్రమశిక్షణ, పార్టీ విధానాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి ఈ శిక్షణ కీలకమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సెక్రటరీ బొట్టు శీను, మధు సంజువురెడ్డి, ఏఐసీసీ ట్రైనర్ సజ్జిన్ రావు, ఏఐసీసీ వర్కింగ్ కమిటీ సభ్యులు వంశీచంద్ర రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.శిక్షణ తరగతులు సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు పార్టీ కార్యకర్తలకు సమగ్ర మార్గదర్శకత్వం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు...





ఓదెల//**ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ బ్రహ్మరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ముందుగా దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదాలను స్వీకరించిన అనంతరం మనోహర్ రెడ్డి గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయంగా మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంతా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మద్దేవేని రవి, పోలోజు రమేష్, రౌతు జలపతి, గుండేటి మధు, మొండయ్య, తీర్థల కుమార్, బోడకుంట నరేష్, రమణరెడ్డి, పోశెట్టి, మాట్ల రవి, మహేందర్ రెడ్డి, ఓదెల నరేందర్, పరుశరామ్, గడ్డం శ్యామ్, అరవింద్, దేవిలాల్, గోషిక కమల్, శ్రావణ్, కుమార్, రవి, అజయ్, వినయ్, శ్రీకాంత్, ముత్యాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఓదెల మండలంలో రాజకీయ, సామాజిక వర్గాల్లో ఉత్సాహాన్ని నింపాయి.

## క్లిష్టమైన ఆపరేషన్ల నిలయంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి...



పెద్దపల్లిటౌనఫిబ్రవరి **25 ఆకాంక్ష :** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మరోసారి క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి జిల్లా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించింది. పెద్దపల్లి పట్టణానికి చెందిన 45 ఏళ్ల మహిళ గర్భసంచిలో భారీ గడ్డ ఏర్పడి తీవ్ర కడుపునొప్పి, అధిక రక్తస్రావంతో బాధపడుతూ పెద్దపల్లి మాతా-శిశు కేంద్రాన్ని ఆశ్రయించింది. డ్యూటీలో ఉన్న డాక్టర్ రవళిక తక్షణమే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి రెండు రోజుల క్రితం ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు.అన్ని పరీక్షల అనంతరం వైద్య బృందం శస్త్రచికిత్స అవసరమని నిర్ణయించి, ఈరోజు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించింది. దాదాపు 2.5 కిలోల బరువున్న భారీ గడ్డను అత్యంత నైపుణ్యంతో తొలగించారు. ఈ క్లిష్ట ఆపరేషన్‌లో డాక్టర్ అనసూయ, డాక్టర్ రామం పాల్గొనగా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ స్వయంగా పర్యవేక్షణలో పాల్గొన్నారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు.ఇదే సమయంలో రానాపూర్ మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన 25 ఏళ్ల మహిళ సమస్యతో గర్భం రాక ఇబ్బందులు ఎదుర్కొంటూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించింది. ఆమెకు అవసరమైన పరీక్షలు నిర్వహించిన అనంతరం ఈరోజు లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించారు. ట్యూబుల పనితీరును పరిశీలించి, ఒవేరియన్ డ్రిల్లింగ్ విధానాన్ని లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహ రెడ్డి విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ భవాని పాల్గొన్నారు. ఈ శస్త్రచికిత్సతో ఆమెకు గర్భం వచ్చే అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని వైద్యులు తెలిపారు.ఈ రెండు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను సమర్థవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆధునిక వైద్య సదుపాయాలు, నైపుణ్యంతో కూడిన వైద్య బృందం అందుబాటులో ఉన్నందున ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి క్లిష్టమైన శస్త్రచికిత్సలకు నిలయంగా మారుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతోంది.





# అంటరానితనానికి పసిపాప బలి...

## విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం...

## దోషులకు కఠిన శిక్షలు డిమాండ్...






నాగర్ కర్నూల్ టౌన్/**ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** కులం పేరుతో అవమానిస్తూ అంటరానితనాన్ని ప్రోత్సహించడం ఘోర నేరమని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ధర్మచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి తీవ్రంగా ఖండించారు.కులాహంకారానికి రెండు నెలల పసిపాప బలి కావడం మానవత్వానికి మచ్చ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మాన్ని ఆచరించే దేవాలయాలే కుల ద్వేషానికి వేదికలుగా మారడం అత్యంత దురదృష్టకరమని, ఇది ధర్మద్రోహమని మండిపడ్డారు.అంటరానితనం చట్ట విరుద్ధమని, సమాజాన్ని విభజించే ఈ దుష్ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పలుకుబడితో మందిరాలను అపవిత్రం చేయడం నేరమని, దేవాలయాలు సమాజ సమరసతకు చిహ్నాలుగా ఉండాలని పేర్కొన్నారు. హిందుత్వం అన్నది అన్ని కులాల సమాహారమని, అందరికీ సమాన హక్కులు ఉండాలని విశ్వహిందూ పరిషత్ కోరుకుంటుందని తెలిపారు. జరిగిన ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ అండదండలు, పలుకుబడికి అతీతంగా బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, అట్రాసిటీ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి కులాహంకార దాడులు ఎక్కడ జరిగినా విశ్వహిందూ పరిషత్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.చిన్నారిని కోల్పోయిన తల్లిదండ్రులకు విశ్వహిందూ పరిషత్ ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కన్నతల్లి కడుపుకోత తీర్చలేనిదని, ఈ ఘటన సమాజాన్ని కుదిపేసిందని విచారం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చిన్నారి మృతి ఘటనపై చట్టపరమైన విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించేలా చూడాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీని కలిసి విశ్వహిందూ పరిషత్ బృందం వినతిపత్రం సమర్పించింది. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. బిడ్డను కోల్పోయిన తల్లి శోకం అనంతమని, ఇలాంటి కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని విశ్వహిందూ పరిషత్ నేతలు తెలిపారు. సమాజంలో సామరస్యానికి పెద్దపీట వేస్తామని, కొంతమంది చేసే తప్పుడు పనుల వల్ల హిందుత్వానికి మచ్చ పడుతుందని పేర్కొన్నారు. అలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శివయ్య గౌడ్, నాయకులు ఆకారపు వేణుగోపాల్, మిడిదొడ్డి చంద్రశేఖర్, అల్వాల నరసింహ గౌడ్, హరికిషన్ శర్మ, జలాల్ శివుడు, చిలుక రామ్, గూడెం కిషోర్, కావలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# "కుమ్మెర ఘటన మాటలకు అందని మహా విషాదం...

### బాధితుల ఫిర్యాదులు పక్కనబెట్టి కౌంటర్ కేసులు పెట్టడం దుర్మార్గం...

### పసికందు మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి...

### అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం కేటీఆర్ హెచ్చరిక...





నాగర్ కర్నూల్//**ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటన మాటలకు అందని మహా విషాదమని కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం రాష్ట్రాన్ని కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాధిత కుటుంబం చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి పరామర్శించారు. బాధితులు చంద్రకళ,గణేష్,మౌనికలతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు.దేవుడి దర్శనం కోసం వెళ్లిన కుటుంబంపై రాజకీయ అహంకారంతో దాడి జరగడం అమానుషమని కేటీఆర్ విమర్శించారు. భర్తను వదలాలని వేడుకుంటూ పసికందును పాదాల వద్ద పెట్టినప్పటికీ దయ లేకుండా తన్నడంతో ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని, బాధితుల మాటలు వింటుంటే కళ్ళు చెమర్చాయని అన్నారు.కుమ్మెర సర్పంచ్ సహా నిందితులపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులకు అండగా నిలిచిన స్థానిక రాజకీయ నాయకులపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. మాజీ మంత్రి పుట్టపాక మహేంద్ర నాథ్ పుట్టిన నేలపై ఇలాంటి కుల వివక్ష ఘటన జరగడం దురదృష్టకరమని ఆయన అన్నారు.పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెళ్లినప్పటికీ వారి ఫిర్యాదులు స్వీకరించకుండా కౌంటర్ కేసులు నమోదు చేయడం పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని విమర్శించారు. నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి తమ నిజాయితీని పోలీసులు నిరూపించుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున తక్షణ సహాయంగా లక్ష రూపాయలు అందజేశామని తెలిపారు. బాధిత కుటుంబానికి ఇంటిని నిర్మించి పాలు పొంగించే కార్యక్రమానికి తానే స్వయంగా వస్తానని హామీ ఇచ్చారు.ఈ ఘటనపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట్రంలో ఇలాంటి అరాచక ఘటనలు పెరుగుతున్నాయని, కుల మతాలకు అతీతంగా సమాజం మొత్తం బాధితులకు న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన డాక్టర్ వాణి..

### చిన్నారుల టీకాలపై ప్రత్యేక దృష్టి...



నాగర్ కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ మండల పరిధిలో యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం భాగంగా నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని గగ్గలపల్లి గ్రామ సబ్ సెంటర్‌ను సందర్శించిన ఆమె అక్కడ జరుగుతున్న టీకా పంపిణీ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. చిన్నారులకు అర్హత ప్రకారం టీకాలు సమయానికి అందుతున్నాయా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరా తీశారు.కేంద్రంలో నమోదు చేస్తున్న రికార్డులను పరిశీలించిన డాక్టర్ వాణి, టీకాలు తీసుకున్న పిల్లల వివరాలను సమయానికి ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ సమగ్ర సమాచారం సేకరించారు. ప్రతి చిన్నారి టీకా రికార్డు సక్రమంగా ఉండాలని, ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి చిన్నారిని గుర్తించి, నిర్ణీత తేదీలలోనే వ్యాక్సినేషన్ కేంద్రానికి తీసుకువచ్చేలా ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశించారు.టీకాలు వేయించిన అనంతరం చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తగిన చికిత్స అందించేందుకు అవసరమైన మందులు కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, తల్లిదండ్రులకు అవసరమైన సలహాలు ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. టీకాల ప్రాధాన్యాన్ని గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని, ఆరోగ్య సిబ్బంది గ్రామస్థులతో సమన్వయంగా పనిచేయాలని ఆమె కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతుండటానికి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ సిబ్బంది కృషి చేయాలని, ఏ చిన్న నిర్లక్ష్యం కూడా అనుమతించబోమని హెచ్చరించారు. చిన్నారుల ఆరోగ్యమే భవిష్యత్తు సమాజానికి బలమైన పునాది అని పేర్కొంటూ ప్రతి కుటుంబం టీకాలపై చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రమీల, ఆరోగ్య కార్యకర్త వనజ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులు కూడా టీకా కార్యక్రమానికి స్పందిస్తూ చిన్నారులను కేంద్రానికి తీసుకువచ్చారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండగా, డాక్టర్ వాణి చేసిన ఆకస్మిక తనిఖీతో కేంద్ర కార్యకలాపాలకు మరింత వేగం వచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు.

## గుండెపోటుతో ఔట్సోర్సింగ్ ఉద్యోగి హఠాన్మరణం...



నాగర్ కర్నూల్ // **ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిజినపల్లికి చెందిన బింగి వెంకటేష్ (35) మంగళవారం రాత్రి గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విధి నిర్వహణలో నిత్యం కృషి చేస్తూ సహోద్యోగుల ప్రశంసలు పొందిన వెంకటేష్ అకస్మాత్తుగా మరణించడం సహోద్యోగులను, స్నేహితులను తీవ్ర విషాదంలో ముంచింది.కుటుంబ సభ్యుల సమాచారం మేరకు మంగళవారం రాత్రి అస్వస్థతకు గురైన వెంకటేష్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ మెడికల్ కళాశాల వైద్యులు, సిబ్బంది, అలాగే ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్యులు, ఇతర ఉద్యోగులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడికి నివాళులు అర్పించారు.బింగి వెంకటేష్ సేవలను గుర్తు చేసుకుంటూ వైద్యులు, సహోద్యోగులు ఆయన అకాల మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి గాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా నిలబడాలని కోరారు. వెంకటేష్ మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రజలకు సేవ చేయడంలో ముందుండే వెంకటేష్ మృతి జిల్లా వైద్య వర్గాల్లో తీవ్ర లోటుగా భావిస్తున్నట్లు సహోద్యోగులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని పలువురు ప్రార్థించారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో కంటి శిబిరం విజయవంతం...

### 78 మందికి పరీక్షలు, 34 మందికి కంటి ఆపరేషన్లు...



నాగర్ కర్నూల్/ఫిబ్రవరి **25 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతంగా ముగిసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా ఆప్తాలమిక్ అధికారి కొ్ట్ర బాలాజీ తెలిపారు. పాత కలెక్టరేట్ భవనం 102 గదిలో నిర్వహించిన ఈ ప్రత్యేక కంటి శిబిరంలో జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన చికిత్సను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ శిబిరంలో మొత్తం 78 మంది రోగులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో క్యాటరాక్ట్ (ముత్యబిందు) సమస్యతో బాధపడుతున్న 34 మందిని గుర్తించారు. అర్హులైన ఈ రోగులకు శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించి, వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గుర్తించిన రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి కు తరలించి శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయని, అవసరమైన మందులు, కళ్లద్దాలు కూడా అందజేస్తామని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ విధమైన శిబిరాలను తరచుగా నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, పేద ప్రజలకు ఈ శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని తెలిపారు. సమయానికి చికిత్స పొందకపోతే చూపు కోల్పోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఈ శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వైద్యులు వివరించారు.ఈ కార్యక్రమం సందర్భంగా ప్రజలు భారీగా స్పందించి కంటి పరీక్షలు చేయించుకోవడం పట్ల వైద్య అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా కంటి సమస్యల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, కంటి సమస్యలు ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కంటి శిబిరం విజయవంతం కావడంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు, సుకుమార్ రెడ్డి, నరసింహ, చెన్నకేశవులు, ప్రకాష్, సురేష్, ఎన్. వెంకటేశ్వర చారి, సురేష్ చారి, కళ్యాణ్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొని సేవలు అందించారు. వారి సేవలను అధికారులు అభినందించారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని నిర్ణయించారు.

## అంగన్వాడీల డిమాండ్ల సాధనకు పోరాటం ముమ్మరం...

### మార్చి 2న 'చలో విజయవాడ' పిలుపు....



వెల్దుర్తి //**ఫిబ్రవరి 25 ఆకాంక్ష :** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎస్. చాందిని ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు వాల్మీకి ఎస్టీ పోరాట సమితి జిల్లా నాయకుడు వెంకట నాయుడు,వెల్దుర్తి జడ్పీటీసీ సభ్యుడు సుంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపూర్ణ మద్దతు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలితమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, 23వ తేదీన శిశు సంక్షేమ మంత్రివర్యులు చర్చలకు పిలిపించి జీతాల పెంపు అంశం తప్ప మిగతా సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. గతంలో 42 రోజుల నిరవధిక సమ్మె సమయంలో ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పూర్తి మద్దతు ఇస్తామని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని ఆమె విమర్శించారు.అదే విధంగా తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయాలని, మార్చి 2వ తేదీన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వాల్మీకి ఎస్టీ పోరాట జిల్లా నాయకుడు వెంకట నాయుడు మాట్లాడుతూ, గతంలో 42 రోజుల సమ్మె అనంతరం ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత అంగన్వాడీల సమస్యలపై తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. వారి పనికి తగ్గ వేతనం పెంపు చేయాలని, డిమాండ్లు నెరవేర్చే వరకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుజాత, సుగుణ, సునీత, శాంతమ్మ, మౌలాలమ్మ, రేణుక ,తదితర అంగన్వాడీ కార్యకర్తలు వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల అంగన్వాడీ వర్కర్స్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.